# వార్త కేలాండర్ ఆవిష్కరణ




4లో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

సోమవారం 02, జనవరి 2023 16 పేజీలు



# నేత్రానందం

## వైభవంగా రామయ్య తెప్పోత్సవం

- శ్రీరామనామజపంతో మారుమోగిన గౌతమీ తీరం
- నదీతీరంలో భక్తులను మంత్రముగ్ధులను చేసిన విద్యుత్ అలంకరణ, బాణాసంచా
- వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- గౌతమీ నదిలో హంసవాహనంపై స్వామివారి విహారం
- నేడు ఉత్తర ద్వారదర్శనం







2లో..

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాద్రికొత్తగూడెం జిల్లా దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయం నందు శ్రీవైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా ఆదివారం సాయంత్రం గౌతమీ నదిలో శ్రీసీతారామచంద్రస్వామి వారి తెప్పోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా కన్నుల విందుగా నిర్వహించారు. గోదావరి నది వద్ద విద్యుత్ దీపాలతో అలంకరించిన హంస వాహనంపైకి ఉత్సవమూర్తులను కూర్చోబెట్టి శాస్త్రసయుక్తంగా నదిలో స్వామి వారి తెప్పోత్సవ కార్యక్రమాన్ని వేదపండితులు వేదమంత్రోచ్చరణాల నడుమ బాణసంచా మేళతాళాల నడుమ మూడు పర్యాయాలు నదిలో విహరింపజేశారు.



2లో...

# మీరు కోరుకుంటున్నట్లే.. అడుగేస్తా

## రాబోవు ఎన్నికల్లో పోటీలో ఉంటాం

- ప్రధాన నాయకులందరూ పోటీ చేస్తారు
- సందర్భం వచ్చినప్పుడు అన్ని విషయాలు చర్చిస్తా
- నూతన సంవత్సర వేడుకల్లో పొంగులేటి కీలక వ్యాఖ్యలు

ఖమ్మం,ప్రభాతవార్త

అభిమానులు కోరుకుంటున్న విధంగానే తన అడుగులు పడతాయని టీఆర్ఎస్ సీనియర్ నేత మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వ్యాఖ్యానించారు. నాలుగున్న రేండ్ల కాలంలో మనకు దక్కిన గౌరవ, అగౌరవాలేంటో అందరికీ తెలుసని అన్నారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పొంగులేటి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సంబురాలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఆయా ప్రాంతాల స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పలు సంఘాల

# పాలేరు ప్రజల రుణం తీర్చుకుంటా

## మాజీ మంత్రి తుమ్మల



2లో...

- 10లక్షల ఎకరాలకు నీరందించాలన్నదే లక్ష్యం
- 40 సంవత్సరాల రాజకీయ జీవితం సంతృప్తి కరం
- ఉభయ జిల్లాలను ఆదర్శం నిలిపేందుకు కృషి

ప్రభాతవార్త, ఖమ్మం రూరల్

గోదావరి జిలాలతో పాలేరు ప్రజల పాదాలు కడిగి రుణం తీర్చుకోవడం తన లక్ష్యమని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని శ్రీసిటీలో తుమ్మల ఆత్మీయ సమ్మేళన సభ ఆదివారం నిర్వహించారు. ఈ సభలో తుమ్మల మాట్లాడుతూ

# వాడ వాడ పువ్వాడ ప్రారంభం

ఖమ్మం కార్పొరేషన్, జనవరి 1, ప్రభాతవార్త

స్థానిక సమస్యల తక్షణ పరిష్కారమే ముఖ్య ఉద్దేశ్యంతో రూపొందించిన వాడ వాడ పువ్వాడ కార్యక్రమాన్ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. ఖమ్మం నగరం 17,27వ డివిజన్ శ్రీనివాస్‌నగర్‌లో మంత్రి నేరుగా ఇంటింటికి వెళ్ళి ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భారీ జన సందోహం మధ్య ప్రారంభమైన వాడ వాడ పువ్వాడ కార్యక్రమంకు స్థానిక మహిళలు పూలు, హారతులతో స్వాగతం పలికారు. వాడ



వాడ పువ్వాడ కార్యక్రమం ప్రజల్లో నుండి వచ్చిన నినాదమని, అదే పేరుతో ప్రజల వద్దకు వెళ్ళాలని నిర్ణయించామని మంత్రి పేర్కొన్నారు. ప్రతి గడపను తట్టి వారి సమస్యలు తెలుసుకుని అక్కడే పరిష్కరించాలని తలంచామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం

# నేత్రానందం

(మొదటి పేజీ తరువాయి..)

తొలుత ఉత్సవమూర్తులను మేళతాళాలతో ఆలయం నుండి వేలాదిమంది భక్తులతో మేళతాళాలతో, కోలాట నృత్యాలతో, డప్పువాయిద్యాలు,వేదపండితుల మంత్రోచ్ఛరణాలు, జై శ్రీరాం జై జై శ్రీరాం నామజపాల నడుమ పల్లకీపై ఊరేగింపుగా సమీప గౌతమీ నది తీరాన ఏర్పాటు చేసిన విద్యుత్ కాంతులతో అలంకరించిన హంసవాహనం వద్దకు తోడ్కొని వెళ్ళారు. గోదావరి వద్ద పూజా కార్యక్రమాల అనంతరం శ్రీసీతారామచంద్రస్వామి వారిని హంసవాహనంపై కూర్చోబెట్టారు. ఈ తెప్పోత్సవాన్ని సమర్థవంతంగా నిర్వహించడానికి జిల్లా కలెక్టర్ అనుదీప్ అధికారులకు భద్రత చర్యలు పటిష్టంగా చేపట్టాలని హంస వాహనంలోకి అనుమతి పొందిన అర్చకులను, అధికారులను, వివిఐపీలను మాత్రమే అనుమతించాలని ఆదేశించారు. భక్తులను గోదావరి నదిలోనికి అనుమతించకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ముందస్తు చర్యల్లో భాగంగా నిపుణులైన గజ ఈతగాళ్లను, లైఫ్ జాకెట్లను అందుబాటులో ఉంచారు. తెప్పోత్సవం ఉత్తరద్వార దర్శనం ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని ఆలయ ప్రదేశాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలకు 400ల మంది కార్మికులను కేటాయించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్, జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏఎస్పీ రోహిత్‌రాజ్, ఆర్‌డీవో రత్నకళ్యాణి, దేవస్థానం ఈవో బి.శివాజీ, తహసీల్దార్ శ్రీనివాస్‌యాదవ్, ఏఈవో శ్రావణ్‌కుమార్, జిల్లా అధికారులు పర్యవేక్షించారు. కట్టుదిట్టమైన పోలీసు పర్యవేక్షణలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించిన తెప్పోత్సవ కార్యక్రమాన్ని వేలాదిమంది భక్తులు తిలకించి తరించారు. భక్తుల జై శ్రీరామ్ జై జై శ్రీరామ్ అనే నినాదాలతో గోదావరి నదీ తీరం మారుమోగింది.

**-నదీతీరంలో భక్తులను మంత్రముగ్ధులను చేసిన విద్యుత్ అలంకరణ, బాణాసంచా**

శ్రీసీతారామచంద్రస్వామివారి హంసవాహనంపై ఊరేగింపు సందర్భంగా తెప్పోత్సవ కార్యక్రమానికి గౌతమీనదీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాల అలంకరణతో నదీ తీరం మొత్తం సర్వసుందరంగా ఏర్పడింది. స్వామి వారి ఊరేగింపుతో వచ్చిన వేదపండితుల మంత్రోచ్ఛరణాలతో రామనామ ధ్వనితో మారుమ్రోగగా, మహిళా భక్తుల కోలాట నృత్యాలతోను, డోలువాయిద్యాలతోను, అత్యంత పండుగ వాతావరణంతో అద్భుతమైన విద్యుత్ దీపాల అలంకరణతో ఏర్పాటు చేసిన హంసవాహనంపై స్వామి వారు ఊరేగింపు జరిగింది. స్వామి వారి ఊరేగింపు సమయంలో సాంప్రదాయబద్ధంగా వస్తున్న బాణాసంచా కాల్చే కార్యక్రమం భక్తులను మంత్రముగ్ధులను చేసింది. మునుపెన్నడూ లేని విధంగా రకరకాల తారా జువ్వలు, పేలుడు సామాగ్రిలతో నదీ తీరం మారుమ్రోగింది. అయితే ఒకానొక సమయంలో బాణాసంచా సామాగ్రి ఒక్కసారిగా అంటుకోవడంతో కొంతమంది భక్తులకు ఆందోళనకు గురయ్యారు. ఈ అపశృతి నుండి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అధికారులు అప్రమత్తం కావడంతో సమస్య నిమిషాలలోనే సమస్యపోయింది. స్వామివారు ఊరేగింపు జరుగుతున్న దృశ్యాలను భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో శ్రీరామనామస్మరణతో తిలకించారు.









**-నేడు ఉత్తర ద్వార దర్శనం**

శ్రీసీతారామచంద్రస్వామి వారి ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా 11వ రోజు అయిన సోమవారం ఉదయం తెల్లవారుజామున 5 గంటల నుండి 6 గంటల వరకు ఉత్తరద్వారదర్శనం ద్వారా స్వామి వారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. స్వామి వారి ఆలయం యొక్క ఉత్తరద్వారం వైకుంఠ ఏకాదశి నాడు మాత్రమే తెరువబడుతుంది. ఇట్టి దర్శనాన్ని స్వర్గద్వార ఏకాదశి అని పిలుస్తారు. ఈ సమయంలో దర్శనం చేసుకున్న భక్తులకు స్వ వైకుంఠ ఏకాదశి రోజున ఉత్తరద్వార దర్శనం ద్వారా స్వామి వారిని దర్శించుకుంటే ముక్కోటి దేవతలను దర్శించుకున్నట్లేనని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఇట్టి ముక్కోటి ద్వారదర్శనం కొరకు అధికారులు సుమారు 500ల మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రత నడుమ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ప్రశాంతవాతావరణంలో స్వామి వారి దర్శనభాగ్యం కలిగే విధంగా సకల ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ఇప్పటికే ఉత్తరద్వార దర్శనం ద్వారా స్వామి వారిని దర్శించుకోవడానికి ఆన్‌లైన్ ద్వారాను,దేవస్థానం ప్రత్యేక కౌంటర్‌లలోను, రెవెన్యూ డివిజన్ కార్యాలయంలోను టిక్కెట్ల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేశారు. స్వామి వారి దర్శనం కొరకు వచ్చే భక్తుల కొరకు ప్రధాన కూడళ్ళలో ప్రత్యేక మంచినీటి వసతి, ప్రథమ చికిత్స కేంద్రాలను, ప్రసాద విక్రయ కేంద్రాలను, సమాచార కేంద్రాలను ఏర్పాటు చేశారు. సుమారు 50వేల మంది జనాభా వైకుంఠ ఉత్తరద్వార దర్శనానికి రానున్నట్లుగా అధికారులు అంచనా వేస్తున్నారు.



# మీరు కోరుకుంటున్నట్లే అడుగేస్తా

(మొదటి పేజీ తరువాయి..)

నేతలు, వ్యాపార, వాణిజ్య ప్రముఖులు ఈ వేడుకలకు తరలివచ్చారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తనతోపాటు తనను నమ్ముకున్న ప్రధాన నాయకులు పోటీలో ఉంటారని స్పష్టం చేశారు. ఒక్కటైతే ఖచ్చితంగా చెబుతున్నాను.. ఈ వేదిక మీద ఉన్న వివిధ నియోజకవర్గాల ముఖ్య నాయకులందరూ కూడా రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో ఖచ్చితంగా పోటీ చేసి తీరుతారు.. ప్రజల ప్రేమ, అభిమానాలు పొందిన పొందుతూ ఉన్న ప్రతీ నాయకుడు ప్రజాప్రతినిధి కావాల్సిన అవశ్యకత ఉంది.. అలా అయినప్పుడే ప్రజలకు మంచి జరుగుతుంది.. న్యాయం జరుగుతుంది.. ప్రజాహిత పరిపాలన జరుగుతుంది.. ఇది రాజకీయ వేదిక కాదు. సమయం సందర్భం ఇచ్చినప్పుడు అన్ని విషయాలు మీతో చర్చిస్తానని ఈ సందర్భంగా క్యాడర్‌కు స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. గడిచిన నాలుగున్నారేళ్లలో ఏమీ ఇబ్బంది జరిగింది... ఎందుకు జరిగిందనేది మనకు తెలియంది కాదని ఈనాడు మనం ఆలోచించాల్సిన అవసరం ఉందని ప్రజల దీవెనలతో మీ ఆశీర్వాదంతో మీరు ఏదైతే కోరుకుంటున్నారో.. కోరుకునేది తప్పకుండా చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పొంగులేటికి అభిమానులు, నేతలు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనపై వారికున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఆయా ప్రాంతాల నుంచి లారీలు, ట్రాక్టర్లు, బస్సులు, కార్లు, ఆటోలు, ద్విచక్రవాహనాల్లో అభిమానులు నాయకులు తరలివచ్చారు. ఈ వేడుకల్లో ప్రత్యేకమైన వేషధారణలు, కోలాట నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# వాడ వాడ కార్యక్రమం మంత్రి పువ్వాడ లాంఛనంగా ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి..)

అందిస్తున్న సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందుతున్నాయా...? లేదా అని స్వయంగా పర్యవేక్షించే అవకాశం కలిగిందన్నారు. ఒకప్పటి మురికి కాల్వలుగా ఉన్న ప్రదేశాలు నేడు పార్కులుగా మార్చగలిగామన్నారు. ఇరుకుగా ఉన్న ప్రధాన రహదారులు విస్తరించి సెంట్రల్ లైటింగ్‌ను ఏర్పాటు చేశామని, రోడ్డు, కాల్వలు, లైటింగ్, గ్రీనరీ ఇలా అనేక విధాలుగా నగరాన్ని తీర్చిదిద్దామని అన్నారు. హైదరాబాద్ తర్వాత ఐటీకి బీజం వేసింది. ఖమ్మంలోనేనని మంత్రి అన్నారు. తాను మంత్రిగా అయిన నాటి నుండి కేవలం ఖమ్మం అభివృద్ధి, సంక్షేమం మాత్రమే ధ్యేయంగా పనిచేశానని దాని ఫలితం నేడు చూస్తున్నామని, ఒకప్పటి ఖమ్మంను నేడు సరిచూస్తే గుర్తు పట్టలేనంతగా మారిపోయాయని అన్నారు. దాదాపు రూ. 1200కోట్లతో నగర అభివృద్ధికి చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. కొత్త బస్‌స్టాండ్, కొత్త మున్సిపల్ కార్పొరేషన్, సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం, ఫ్లయ్ఓవర్లు, రహదారి విస్తరణ, ప్రతి దినం దీపావళిలా దగదగ వెలుగుతో ఖమ్మం అభివృద్ధికి గుమ్మంగా మారిందన్నారు. కార్పొరేషన్ పరిధిలో దాదాపు రూ. 30కోట్లతో ఒక్కో డివిజన్‌కు దాదాపు రూ. 45లక్షలు కేటాయించి 42కిలో మీటర్ల నడివి కలిగిన సైడ్ కాల్వల నిర్మాణం చేపడుతున్నామన్నారు. 9సంవత్సరాల్లో 10వేలకు పైగా మందికి ఇండ్ల పట్టాలు అందించామని ఆయన తెలిపారు. ఖమ్మం నగరంలో ప్రస్తుతం ఉన్న వాటికి అదనంగా దాదాపు 35వేల నూతన నల్లా కనెక్షన్స్ ఇచ్చామని ఆయన అన్నారు. నగరంలో 30వేలే మందికి వివిధ రకాల ఆసరా పెన్షన్లు ఇస్తున్నామని, కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ పథకం ద్వారా రూ. 75కోట్లు పంపిణీ చేశామని, ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం కింద రూ. 15కోట్లు స్వయంగా పంపిణీ చేశామని మంత్రి గుర్తు చేశారు. ఇంటింటికి కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను స్వయంగా వెళ్ళి లబ్దిదారులకు అందజేశామని, దానిని చూసి రాష్ట్రంలోని ఇతర నియోజకవర్గాలలో ఆయా ఎమ్మెల్యేలు అనుసరిస్తున్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలో అత్యధికంగా ఖమ్మం నియోజకవర్గంలోనే 2వేల డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి లబ్దిదారులకు అప్పజెప్పినట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా, ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాద్, అర్బన్ తహశీల్దార్ శైలజ, కార్పొరేటర్లు, సుడా డైరెక్టర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు ప్రజల రుణం తీర్చుకుంటా

(మొదటి పేజీ తరువాయి..)

ఇద్దరు ముఖ్యమంత్రుల కాలంలో మంత్రిగా పనిచేసే అవకాశం ఇచ్చిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు శిరస్సు వంచి వారి పాదాలకు నమస్కరిస్తున్నానని అన్నారు. 40 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా పాలేరు నియోజకవర్గ మిత్రులు సహచరులందరిని కలుసుకునే అవకాశం కల్పించినందుకు పాలేరు నియోజకవర్గ ముఖ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. 40 ఏండ్ల కాలంలో జిల్లా అభివృద్ధికి సహకరించిన అధికారులకు, ప్రజా ప్రతినిధులకు తన జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. తన పదవీ కాలంలో గ్రామ సీమలు రైతాంగం, ప్రజానీకం అడిగిన ప్రతీ సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. నిబద్ధత, నీతి నియమాలను అనుసరించి ప్రజా అవసరాలను గుర్తించి జిల్లాను సస్యశ్యామలం చేసినట్లు తెలిపారు. గోదావరి, ఆకేరు, మున్నేరు, పాలేరు వంటి అనేక ఉప నదుల మీద చెక్ డ్యాంలు నిర్మాణం చేసి జిల్లాను సస్యశ్యామలం చేసేటువంటి అదృష్టం కలిగిందని తెలిపారు. రహదారులు, భవనాల శాఖ మంత్రిగా ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రుల సహకారంలో జిల్లాకే కాక రాష్ట్రానికే వేల కోట్ల రూపాయలతో జాతీయ రహదారులు తీసుకొచ్చే అవకాశం తనకు కలిగిందని తెలిపారు. విద్యుత్ శక్తికి సంబంధించి విద్యుత్ ప్రాజెక్టులు తీసుకొచ్చే అవకాశం ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం, కేసీఆర్ ప్రభుత్వంలో తనకు కలిగిందన్నారు. నియోజకవర్గ కేంద్రాల తోడ్పాటుకు, మున్సిపల్ పట్టణాలకు స్వచ్ఛమైన తాగునీరు ఇచ్చేటువంటి అవకాశం అప్పుడు, ఇప్పుడు కూడా తీసుకుని గిరిజన జిల్లా అయిన వైశాల్యంలో పెద్దదైన ఉమ్మడి ఖమ్మం జిల్లా అనేక వాగులు, నదులు వంకలు రైల్వే లైన్లు క్రాస్ చేసి ప్రతీ గ్రామానికి మంచినీరు అందించే అవకాశం ముఖ్యమంత్రి కేసీఆర్ తనకు కల్పించారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన అన్ని పథకాలు మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ గూడేలకు తండాలకు రహదారుల సౌకర్యం విద్యా, వైద్యం వంటి అనేక సౌకర్యాలు కల్పించేందుకు అన్నింటిలోనూ తన కోరికను మన్నించి తీర్చిన ముఖ్యమంత్రులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలు చేయడంలో తన 40సంవత్సరాల రాజకీయ జీవితం సంతృప్తినిచ్చిందన్నారు. దుమ్ముగూడెం ప్రాజెక్టు పూర్తి చేసి ఉమ్మడి జిల్లాలో 10లక్షల ఎకరాలకు సేద్యం నీరు ఇవ్వాలన్నదే తన ఏకైక లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కోరిన వెంటనే మంజూరుతో పాటు ముఖ్యమంత్రి చేతుల మీదగా ప్రారంభించడంతో నేడు పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు. కింది శాఖల్లో జిల్లా అన్ని రంగాల్లో ఈ రాష్ట్రానికే కాకుండా ఉభయ రాష్ట్రాలకే కాక ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఖమ్మం జిల్లాలో జరిగిన అభివృద్ధిని చూస్తున్నారన్నారు. గోదావరి జిలాలతో పాలేరు ప్రజల పాదాలు కడిగి జిల్లా ప్రజలు ఇచ్చిన ఈ స్థితిని తన రుణం తీర్చుకోవడం తన లక్ష్యమన్నారు. జిల్లాలో 10లక్షల ఎకరాలు పసిడి పంటలతో రైతుల ముఖంలో చిరునవ్వులు చూడాలని అన్నారు.

# ఆదర్శవంతమైన జీవనాన్ని గడపండి

**విచారణ గురువులు రెవ.కనపర్తి ప్రకాష్**





*కామేపల్లి, జనవరి 1 (ప్రభాతవార్త):* సమాజంలో ప్రతి ఒక్కరు సత్‌ప్రవర్తనతో మెలిగి ఆదర్శవంతమైన జీవనంను గడపాలని సింగరేణి విచారణ గురువులు రెవ.కనపర్తి ప్రకాష్ పిలుపునిచ్చారు. నూతన సంవత్సర ఒను పురస్కరించుకుని కామేపల్లి ఆర్‌సిఎం చర్చిలో ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రైస్తవ సోదరులకు కేకు కట్‌చేసి స్వీట్లను పంపిణీ చేసి న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల ప్రాధాన్యతను వివరించారు. క్రీస్తు సందేశంను చాటిచెప్పారు. క్రైస్తవ సోదరులు జీసస్‌సందేశానికి అనుగుణంగా నడుచుకుని క్రీస్తు ప్రేమలోజీవించాలని కోరారు. నడవడిక, జీవనవిధానం, ఆధ్యాత్మికత అందరికీ స్ఫూర్తినిచే ్చదిగా ఉండాలన్నారు. క్రమం తప్పకుండా ప్రార్థన జీవితాన్ని గడపటం మోక్షమార్గానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనల్లో భారీ సంఖ్యలో పాల్గొన్నారు. జీసస్ ,నూతన సంవత ్సర గీతాలను ఆలపించారు. సిస్టర్ గ్లోరిని క్రైస్తవ సోదరులు, సంఘస్తులు శాలువా కప్పి సత్కరించి సేవలను కొనియాడారు. ఘనంగా నిర్వహించిన ఈ వేడుకల్లో సిస్టర్ జ్యోతి, పంతులు శీలపాక వీరభద్రం, శేషయ్య, మహేష్, చిప్పలపల్లి పుల్లయ్య, మార్క్, చిలుముల ఆనందరావు, రమేష్, మార్కపూడి రాంబాబు, బుట్టి నాగరాజు, గోపి, బుట్టి ప్రభాకర్, చిలుముల ఉపేంద్ర, చిప్పలపల్లి సింగు, మాగంటి నాగమణి, చిప్పలపల్లి మంగతాయి, నాగలక్ష్మీ, స్వరూప, కురవమ్మ, భాగ్యమ్మ, సైదమ్మ, సునీత, శీలపాక లక్ష్మీ, మాగంటి సందీప్, మేదర లక్ష్మీ, కీర్తి, ప్రమీల, కనకం ప్రియాంక, నిరీష, చిట్టి, బన్నీ, అలివేలు, ప్రణూష, సింగరేణి చర్చి పంతులుబాబు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్,దామోదర్‌రెడ్డిలను కలిసిన జడ్‌పిటిసి ప్రవీణ్‌నాయక్




*కామేపల్లి, జనవరి 1 (ప్రభాతవార్త):* టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి, టిపిసిసి ఎగ్జిక్యూటివ్ మెంబర్, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు నరేందర్‌రెడ్డిలను కామేపల్లి జడ్పీటీసీ సభ్యులు, ఇల్లందు నియోజకవర్గ నాయకులు బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్ నాయక్ ఆదివారం కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ఇల్లందు నియోకవర్గ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ఆత్మీయ సమ్మేళనానికి వెళ్లిన మండల నేతలు





*తల్లాడ, (ప్రభాతవార్త, జనవరి 1* ఖమ్మంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి తుమ్మల అనుచరులు, నూతన సంవత్సరం సందర్భంగా మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిర్వహించిన కార్యక్రమానికి ఆయన అనుచరులు ఖమ్మం తరలివెళ్లగా తల్లాడ మండల టిడిపి అధ్యక్షులు కూచిపూడి వెంకటేశ్వరరావు మాజీ మంత్రి తుమ్మలను కలసి శుభాకాంక్షలు తెలిపారు మూడు నాలుగు రోజుల నుండి తెరాసలోని రెండు గ్రూపులు ఖమ్మం వెళ్లడం కోసం ప్రచారాలు చేస్తున్నారు. ఆదివారం ఎవరికివారు కార్లలో తరలివెళ్లేముందు తమ నాయకులకు మద్దతుగా నినాదాలు చేసుకున్నారు. మండలంలో తెరాసలో మూడు గ్రూపులుండగా రెండు వర్గాలు బలప్రదర్శన చేయగా చర్చనీయాంశంగా మారాయి. అయితే సత్తుపల్లి నుండి భారీ కాన్వాయ్ తల్లాడకు రాగానే వాహనాల్లో తుమ్మల, పొంగులేటి వాహనాలు ట్రాఫిక్‌లో చిక్కుకున్నాయి. ఈ కార్యక్రమంలో దుండేటి వీరారెడ్డి,, అనుమోలు బుద్దిసాగర్, మూకర ప్రసాద్, కోడూరి రాము, కొమ్మినేని ప్రభాకర్‌రావు, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, తుమ్మలపల్లి రమేష్, గణేశుల రవి, షేక్ యాకూబ్‌పాషా, ఎర్రి నరసింహారావు పాల్గొన్నారు.

# అన్నారుగూడెంలో నూతన సంవత్సర వేడుకలు



*తల్లాడ, ప్రభాతవార్త, జనవరి 1* మండల పరిధిలోని అన్నారుగూడెంలో ఆదివారం గ్రామ తెరాస యువజన నాయకుల ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్నేహభావంతో మెలగాలని, ఎలాంటి తారతమ్యాలు లేకుండా ఐకమత్యంలో ఉండాలని ఐక్యంగా పనిచేసి గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెరాస గ్రామశాఖ అధ్యక్షులు కోవెల కృష్ణయ్య, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, రైతు సమన్వయ సమితి గ్రామ అధ్యక్షులు దుగ్గినేని సత్యనారాయణ, పార్టీ మండల నాయకులు దొడ్డ చిన్న శ్రీనివాసరావు, మారెళ్ల రవీందర్, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, బిసి నాయకులు తాళ్లూరి బుల్లిరాములు, పావురాల కృష్ణయ్య, ముచ్చింతల నరసింహారావు, ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షులు ఇస్సపల్లి పిచ్చయ్య, దొడ్డ నరేష్, ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ నాగు, సిలార్ పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



# రమేష్,అనూష దంపతులకు ఘన సన్మానం



*కామేపల్లి, జనవరి 1 (ప్రభాతవార్త):* కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన ఉద్యమనేత, సామాజికవేత్త టీఎస్‌టీటీఎఫ్ ఆళ్లపల్లి మండల ప్రధాన కార్యదర్శి ఆంగోత్ రమేష్, అనూష దంపతులనుఆదివారం ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఆర్‌కెపురంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రోళ్ళపాడు గ్రామం నివాసి, గిరిజన నాయకుడు ధరావత్ సుమన్ వారి బృందం నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని ఘనంగా సన్మానించారు. మరింతగా కృషి చేసి ఆదర్శవంతంగా, స్ఫూర్తిదాయకంగా నిలవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు బానోత్ రవి, ఇస్లావత్ బాలకృష్ణ, మాలోత్ చెర్రీ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# పీఆర్టీయు క్యాలెండర్ ఆవిష్కరణ



*కామేపల్లి, జనవరి 1 (ప్రభాతవార్త):* ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో పీఆర్టీయు చురుకైన పాత్ర పోషిస్తుందని కామేపల్లి మండల విద్యా శాఖాధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. పీఆర్టీయు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం జిల్లా, మండల స్థాయిలో పీఆర్టీయు చేస్తున్న కృషిని ప్రశంసించారు. రాబోయే కాలంలో మరింత చురుకుగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయు మండల అధ్యక్ష, కార్యదర్శులు గుడిపూడి శ్రీనివాసరావు, పి.రాములు, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.వెంకటేశ్వర్లు, మండల నాయకులు మురళీధర్‌రెడ్డి, దునక వెంకటేశ్వర్లు, టి.వెంకన్న, కె వెంకటరమణ, డి.కోటేశ్వరరావు, బి.మాలిక తదితరులు పాల్గొన్నారు.

# కరాటే పోటీల్లో స్వర్ణ పథకంను సాధించిన కోమలిని అభినందించిన జిల్లా కలెక్టర్



*కామేపల్లి, జనవరి 1 (ప్రభాతవార్త):* నూతన సంవత్సర వేడుకల్లో జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ జె.కోమలిని జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో అభినందించారు. కామేపల్లి మండల వ్యవసాయ అధికారి తారాదేవి, బన్సీలాల్ దంపతుల కుమార్తె కోమలి ఇటీవల తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూర్‌లో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో స్వర్ణ పథకంను గెలుచుకోవడంతో అభినందించి ప్రతిభను కొనియాడారు. కోమలి సత్తుపల్లి బుడేఖాన్ కరాటే క్లబ్ మాస్టర్ పిచ్చయ్య శిష్యురాలు. చిన్నారిని కలెక్టర్ అభినందించిన ఈ కార్యక్రమంలో కరాటే క్లబ్ గౌరవాధ్యక్షులు ప్రసాద్ పాల్గొన్నారు.




## సీపీయం నాయకురాలు గడ్డం మహాలక్ష్మికి ఘననివాళి

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



దేశ సమైఖ్యతను దెబ్బతీసే మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాటం చేయటమే కామ్రేడ్ గడ్డం మహాలక్ష్మికు అందించే ఘననివాళి అని సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఏ.జే.రమేష్ అన్నారు. సీపీయం సీనియర్ నాయకురాలు గడ్డం మహాలక్ష్మి 6వ వర్ధంతి సభ నాదెళ్ళ లీలావతి అధ్యక్షతన జరిగింది. ముందుగా మహాలక్ష్మి చిత్రపటానికి సీపీయం డివిజన్ నాయకుడు శంకర్‌రావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఏ.జే.రమేష్ మాట్లాడుతూ .. కామ్రేడ్ మహాలక్ష్మి తన తుది శ్వాస వరకు పార్టీ పట్ల విశ్వాసంతో అంకితభావంతో పనిచేశారని, కామ్రేడ్ మహాలక్ష్మి కుమారుడు నేడు పార్టీ భద్రాచలం పట్టణ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించడానికి కారణం ఆమె స్ఫూర్తి అని పేర్కొన్నారు. సీపీయం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.బి.నర్సారెడ్డి మాట్లాడుతూ .. పార్టీ సభ్యులు కామ్రేడ్ మహాలక్ష్మిని ఆదర్శంగా తీసుకుని పనిచేయాలని అన్నారు. పార్టీ సీనియర్ నాయకులు జీ.ఎస్.శంకర్‌రావు, పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్‌బాబు, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు డి.సీతాలక్ష్మిలు ప్రసంగించారు.

**-వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ**

కామ్రేడ్ గడ్డం మహాలక్ష్మి 6వ వర్ధంతి సందర్భంగా కూనవరం రోడ్డులోని సరోజిని వృద్ధాశ్రమం నందు వృద్ధులకు సీపీయం ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కే.బ్రహ్మాచారి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, పట్టణ కమిటీ సభ్యులు సీ.హెచ్.మాధవరావు, యు.జ్యోతి, ఎన్.నాగరాజు, చేగొండి శ్రీనివాస్, కుంజా శ్రీనివాస్, కోరాడ శ్రీనివాస్, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, శాఖ కార్యదర్శులు డి.రామకృష్ణ, ధర్మారావు, అన్నం లక్ష్మణ్‌నారాయణ, కాక రమణ, కొర్సా రవి, కనకశ్రీ, కుటుంబసభ్యులు అన్నం ఆదిలక్ష్మి, గడ్డం నాగలక్ష్మి, అన్నం మంజూష, వృద్ధాశ్రమం నిర్వాహకులు సరోజిని తదితరులు పాల్గొన్నారు.

## శ్రీముత్యాలమ్మ జాతరలో దుకాణాలకు వేలంపాట

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న శ్రీముత్యాలమ్మ అమ్మవారి 22వ జాతర ఫిబ్రవరి 06 నుండి 14వ తేదీ వరకు 9 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ చుక్కా గణేష్‌రెడ్డి తెలిపారు. అందుకు గాను జాతర సమయంలో వివిధ దుకాణాలను ఏర్పాటు చేసుకొనుటకు ఈ నెల 4వ తేదీన ఉదయం 10 గంటలకు దేవాలయం వద్ద వేలంపాటలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. 1 జాతర తొమ్మిది రోజులు కొబ్బరికాయలు అమ్ముకొనుటకు 2.జాతర నుండి వచ్చే జాతర వరకు వారం వారం గుడివద్ద కొబ్బరికాయలు అమ్ముకొనుటకు, 3.లడ్డు ప్రసాదం అమ్ముకొనుటకు, 4.కొబ్బరిచిప్పలు సేకరించుటకు, 5.తలనీలాలు సమర్పించుటకు, 6.జాతర సమయంలో గుడిలో ఫోటోలు తీయుటకు, 7.జాతర తొమ్మిది రోజులు దేవాలయ పరిసర ప్రాంతాల్లో ఐస్‌క్రీ అమ్ముకొనుటకు, 8.పాదరక్షలు భద్రపరుచుటకు, 9.ఆలయ ప్రాంగణంలో అమ్మవారి ఫోటోలు అమ్ముకొనుటకు, ఈ వేలంపాటలు నిర్వహిస్తున్నట్లు ఆసక్తి గల వారు వేలంపాటలో పాల్గొనవచ్చునని, పూర్తి వివరాలకు 9492770500 నెంబర్‌కు సంప్రదించగలరని ఆలయ చైర్మన్ గణేష్‌రెడ్డి తెలిపారు.

# వార్త క్యాలెండర్ ఆవిష్కరణ

**-ఆవిష్కరించిన ఎమ్మెల్యే పొదెం వీరయ్య, రామాలయం ఈవో శివాజీ, ఏఎస్పీ రోహిత్‌రాజ్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*




వార్త జాతీయ దినపత్రిక 2023వ సంవత్సర క్యాలెండర్‌ను వార్త రీజనల్ మేనేజర్ మరియు భద్రాచలం స్టాఫ్ రిపోర్టర్ జాగు వెంకటరత్నం ఆధ్వర్యంలో శనివారం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో రాముల వారి సన్నిధిలో దేవస్థానం ఈవో బి.శివాజీ చేతులమీదుగా ఆవిష్కరణ చేసి స్వామి వారి పాదాల చెంత క్యాలెండర్‌ను ఉంచి ప్రత్యేక పూజలు



నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి బి.శివాజీ మాట్లాడుతూ .. తెలుగు రాష్ట్రాలలో వార్త పత్రిక అనేక సంక్షేమాత్మకమైన వార్తలను ప్రచురించడం ద్వారా అనేక సమస్యలను పరిష్కరించిందని, శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆశీస్సులతో వార్త పత్రిక మరిన్ని విజయాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే పొదెం వీరయ్య చేతులమీదుగా క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ కార్యకర్తలు, వార్త పాత్రికేయుల నడుమ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పొదెం వీరయ్య మాట్లాడుతూ .. వార్త పత్రిక నాటి నుండి నేటి వరకు ప్రజల సమస్యలను నిరంతరం ప్రజాప్రతినిధులకు, అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళి పరిష్కరించడంతో ఎనలేని కృషి చేస్తుందని, నేటి సమాజంలో వార్త పత్రిక ప్రాముఖ్యత ఎంతో సంతరించుకుని అనేక ప్రజాసమస్యలను పరిష్కరించడంలో ముందుందని కొనియాడారు. అదేవిధంగా భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజ్ తన ఛాంబర్‌లో స్థానిక సీ.ఐ నాగార్జునరెడ్డితో కలిసి వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. సమాజంలో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలను, చట్టవ్యతిరేక కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజల మధ్య ఉండి పూర్తి సమాచారాలతో అధికారుల దృష్టికి తెలియజేస్తూ సమాజ శ్రేయస్సుకు కృషి చేస్తున్న వార్త పత్రిక పాత్రికేయులకు అభినందనలు తెలియజేశారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమాలలో భద్రాచలం వార్త ఆర్సీ పరిధిలో పనిచేస్తున్న పాత్రికేయులు బట్టు శ్రీనివాస్, అజ్మీరా వెంకటరాములు, రాసాల నర్సయ్య, బోణాల లక్ష్మీనర్సింహారావు, బి. లలితజ్యోతి, నందమూరి లక్ష్మణరావు, గొడపర్తి రాంబాబు, కర్రి సురేష్, కే.రుద్రకుమార్, సొల్లేటి శ్రీశ్రీ, సొల్లేటి విమాల్ తదితరులు పాల్గొన్నారు.




# ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు

**-పలు ఆలయాల్లో భక్తుల పూజలు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

2023 నూతన సంవత్సరం సందర్భంగా దుమ్ముగూడెం మండలంలో నూతన సంవత్సర వేడుకలను పలు గ్రామాలలో ఆదివారం ఉత్సాహంగా నిర్వహించారు. అలాగే మండలంలో ఉన్న పర్ణశాల, దుమ్ముగూడెం గ్రామంలోని శ్రీముత్యాలమ్మ అమ్మవారు, శ్రీదత్తశేషసాయిబాబా మందిరం, లక్ష్మీనగరంలోని శ్రీదాసాంజనేయస్వామి వారి దేవాలయం, నడికుడి అడ్డరోడ్డు వద్ద ఉన్న శ్రీకాళికాదేవీ ఆలయం, నర్సాపురం గ్రామంలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగక్షేత్రం తదితర



ఆలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ నూతన సంవత్సరంలో కుటుంబసభ్యులతో సుఖసంతోషాలతో ఉండాలని పూజలు నిర్వహించారు. తూరుబాక గ్రామంలో గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ బొల్లి సత్యనారాయణ పంచాయతీ కార్యాలయ ఆవరణలో కేక్‌ను కట్ చేసి గ్రామస్తులకు పంచిపెట్టారు. ప్రజలంతా నూతన సంవత్సరంలో సుఖసంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు.

# అభాగ్యులకు అండగా చేయూత ట్రస్ట్ సేవలు

**-తహసిల్దార్ భగవాన్‌రెడ్డి**

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త ::*

ఇటీవల కాలంలో మోరంపల్లిబంజర గ్రామానికి చెందిన చేయూత ట్రస్ట్ చేస్తున్న సేవలు మరువలేనివని తహసిల్దార్ భగవాన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మోరంపల్లిబంజర గ్రామంలో ఏర్పాటు చేసిన ట్రస్ట్ లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని లోగో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ .. అనధి కాలంలోనే చేయూత ట్రస్ట్ పలు సేవలందిస్తూ అభాగ్యులకు అండగా నిలబడుతుందని కొనియాడారు. భవిష్యత్తులో కూడా మరిన్ని కార్యక్రమాలను చేపట్టి పలు సేవా కార్యక్రమం చేయాలని ఆకాంక్షించారు. అనంతరం ట్రస్ట్ చైర్మన్ కైపు లక్ష్మీనారాయణరెడ్డి మాట్లాడుతూ .. సెప్టెంబర్‌లో ప్రారంభమైన చేయూత ట్రస్ట్ విద్య, వైద్య అనే ప్రధాన అంశాలపై దృష్టి సారించి తొమ్మిది ఆర్థిక సహాయ



కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. సేవే లక్ష్యం, సేవే ధ్యేయం అనే మార్గంలో ట్రస్ట్ సేవలు కొనసాగుతున్నాయని అన్నారు. ఇందులో కుల,మత, వర్గాలు, ప్రాంతాలు అనే తేడా లేకుండా నిరుపేదలైన వారికి వైద్యపరంగా గాని చదువుపరంగా కానీ తోడ్పాటు అందిస్తూ చేయూతనిచ్చి అండగా ఉండటమే చేయూత ట్రస్టు లక్ష్యమని అన్నారు. భవిష్యత్తులో మండలం నుండి జిల్లా స్థాయి వరకు విస్తరింపజేసి సేవలందించడే ధ్యేయంగా ముందుకెళ్తామన్నారు. ట్రస్ట్‌లోని ప్రతి ఒక్కరు సమన్వయంతో సమిష్టి నిర్ణయాలతో సేవా కార్యక్రమాలు చేపట్టి అభాగ్యులు అండగా ఉండటమే ట్రస్ట్ ఉద్దేశ్యమని అన్నారు. వరదల కాలంలో ఉత్తమ సేవలందించిన తహసిల్దార్‌కు ట్రస్ట్ నుండి సన్మాన కార్యక్రమం చేశారు. నూతన సందర్భంగా కేక్ కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం ఎమ్మార్వో సురేష్‌బాబు, గుండాల ఎమ్మార్వో నాగదివ్య, ట్రస్ట్ గౌరవ అధ్యక్షుడు కే.వెంకటేశ్వర్లు, కే.చిన్న నాగిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కే.నాగిరెడ్డి, ట్రెజరీ జక్కిరెడ్డి మల్లారెడ్డి, కోశాధికారి పుట్టి రాజేష్, సభ్యులు కురుకుంట్ల చిన్నప్పరెడ్డి, మూల వెంకటనాగిరెడ్డి, గంట మస్తాన్‌బాబు, మూల లక్ష్మీరెడ్డి, బర్ల జోష్, రాజశేఖర్‌రెడ్డి, వేముల సురేష్, సాయిబాబు, కైపు రామచంద్రారెడ్డి, మోహన్‌బాబు, బొబ్బల వెంకటరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకల్లో పడిపూజ మహోత్సవం


నాట్యంతో మాలాధర స్వాముల భక్తుల శరణు ఘోష కీర్తనలతో ఆలయం స్వామివారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాదారపు చంద్రశేఖర్‌గుప్తా, ఈశ్వరయ్యగుప్త, బాల్నె సర్వేశం, శ్రీరాముల శంకరయ్య, భూపతి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట, జనవరి 1, ప్రభాతవార్త

పట్టణంలో శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా వ్యవస్థాపక చైర్మన్ సేవారత్న అవార్డు గ్రహీత కీ.శే శింగిరికొండ రామాంజనేయులు ఆశిస్సులతో ఆలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ రజిని గుప్తా ఆధ్వర్యంలో పుష్పాభిషేకం పడిపూజ మహోత్సవంలో దాతలు మాజీ నర్సంపేట శాసన సభ్యులు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు రేవూరి ప్రకాష్‌రెడ్డి సునంద దంపతులు దాతృత్వంలో పడిపూజ నిర్వాహకులు వెంకటేశ్వరపూజ నిర్వాహణలో ఆలయ ప్రాంగణంలో స్వామివారి బంగారు పూత 18 పడిమెట్ల వేదిక ముందు భాగంలో 18 కలిశశాలతో గంగాపూజలతో జ్యోతి ప్రజ్వలన ప్రారంభంతో గణపతి పూజ మొదలుకొని మణికంఠుడు అయ్యప్పస్వామికి పంచామృతం, తేనాభిషేకం నేయాభిషేకం పాలాభిషేకం పెరుగాభిషేకం, ధనాభిషేకం పసుపు, కుంకుమ చందనం బస్మాభిషేకం అభిషేకాలతో పూజలు నిర్వహించగా అలంకార ప్రియుడిగా మార్చుబడిన పడిపూజ తాత వారి బృందం ఆలయ చైర్మన్ చేతుల మీదుగా తీసుకున్న నూతన వస్త్రాలు ధరించి స్వామివారి నైవేద్యం శిరస్సుపై తీసుకువస్తు

# గ్రామాభివృద్ధి పూర్తి బాధ్యత మాదే



నల్లబెల్లి, జనవరి 1, ప్రభాతవార్త

నల్లబెల్లి ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్ సొంత గ్రామమైన ముచ్చింపుల గ్రామాన్ని అభివృద్ధి పరచడంలో పూర్తి బాధ్యత తనదే అని పేర్కొన్నారు. ఆదివారం ముచ్చింపుల గ్రామంలో 17లక్షల రూపాయల నిధులతో మంజూరి అయిన సీసీ రోడ్డు పనులను స్థానిక సర్పంచ్ బొట్ల సువర్ణ ఎల్లస్వామి అధ్యక్షతన ఆమె ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముచ్చింపుల గ్రామ ప్రజల రుణం తీర్చుకుంటానని గ్రామాభివృద్ధికి ఎల్లవేలలా ముందుంటానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో చేపడుతున్నారని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సహకారంతో ఈ అభివృద్ధి పనులను కొనసాగిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. 8లక్షల రూపాయల నిధులతో గ్రామ ఊర చెరువు ఎస్సారెస్పి 17ఎల్ రెండు వైపుల గౌడ్‌వాల్, మూడు లక్షల రూపాయల నిధులతో చెరువుమెట్టు, నూతన గ్రామ పంచాయతీ భవనం హెల్త్ సబ్‌సెంటర్ రైతు వేదిక మిషన్‌భగీరథ అదనపు మంచినీటి ట్యాంకు ప్రతి వాడకు భగీరథ పైప్‌లైన్ లాంటి మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పటికే గ్రామాల్లో అనేకం చేపట్టామని రాబోయే రెండేళ్లలో మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టి ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి గండె శ్రీలత, శ్రీనివాస్‌గుప్తా, మామిండ్ల వీరయ్యపల్లి సర్పంచ్ ఊరటి అమరేందర్, ఆర్ఎస్ఎస్ గ్రామ కోఆర్డినేటర్ పులి సంతోష్‌కుమార్, క్లస్టర్ ఇంచార్జి మామిండ్ల చిన్నమోహన్‌రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశికి దేవాలయం సర్వంసిద్ధం - ఉత్తరద్వార దర్శనానికి ఏర్పాట్లు



నల్లబెల్లి, జనవరి 1, ప్రభాతవార్త

ధనుర్మాసాన్ని పురస్కరించుకొని జనవరి రెండో తేది సోమవారాన్ని పురస్కరించుకొని ఏకదశి ఉండటంతో ఈ ఏకాదశిని వైకుంఠ ఏకాదశిగా భక్తులు పేర్కొంటారు. వైష్ణవాలయాలు ఈ పర్వదినం రోజు ఉత్తర ద్వార దర్శనంతో భక్తులు శ్రీమహావిష్ణువు దంపతులను దర్శించుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని కొండా జీడికంటి రామయ్యనగర్‌లో ఉన్నటువంటి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం వైకుంఠ ఏకాదశి కోసం భక్తుల సౌకర్యార్థం సర్వం సిద్ధం చేసినట్లు దేవాలయ వ్యవస్థాపక రాజపోషకులు కొండలక్ష్మణస్వామి, భాస్కరస్వామి, కృష్ణస్వామి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఉత్తర ద్వార దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసి సోమవారం వేకువ జామునుండి రాత్రి 9గంటల వరకు నిరంతరం పూజలతో పాటు స్వామివారి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం సౌకర్యాలు కల్పించినట్లు వారు తెలియజేశారు భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకొని తరించాలని వారు భక్తులను కోరారు.

## క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



నర్సంపేట, జనవరి 1, ప్రభాతవార్త

నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. డివిజన్‌లోని టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి వచ్చి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణగౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించగా ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, జడ్పివైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్‌లతో పాటు ఆయా మండలాల మండల పార్టీ అధ్యక్షులు ఎంపిపిలు, జడ్పిటిసిలు, క్లస్టర్ ఇంచార్జిలు ఎమ్మెల్యేలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా స్థానిక ఏసిపి సంపత్‌రావు, సిఐ పులి రమేష్‌గౌడ్, దుగ్గొండి సిఐ సూర్యప్రసాద్‌లు ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.




## దివ్యాంగులకు సామాగ్రిని అందించడంలో లయన్స్‌క్లబ్ ఎల్లవేళలగా ముందుంటుంది



వైరా, జనవరి01,ప్రభాతవార్త:

దివ్యాంగులకు అవసరమైన సామాగ్రిని అందించడంలో లయన్స్‌క్లబ్ వైరా ఎల్లవేళలా ముందుంటుందని ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, జిల్లా కమ్యూనిటీ సర్వీస్ చైరనమన్ నంబూరు మధు తెలిపారు. ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు జరిగిన లయన్స్‌క్లబ్ సమావేశంలో వారు మాట్లాడుతూ దివ్యాంగులకు గత పది సంవత్సరాల నుండి అవసరమైన వీల్‌చైర్స్, ట్రైసైకిల్స్, వినికిడి పరికరాలు అందిస్తున్నామని, భవిష్యత్తులో కూడా అదేవిధమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. పదిల పుష్పలత పుట్టినరోజు సందర్భంగా పల్లిపాడు గ్రామానికి చెందిన ఇదనదరు దివ్యాంగ చిన్నారులకు రూ.5వేలు అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ కమిటి



దుగ్గొండి, జనవరి 1, ప్రభాతవార్త

భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన గ్రామ కమిటీ అధ్యక్షుడిగా బొడిగె రవిని కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని మహ్మదాపురం గ్రామంలో ఆదివారం భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశం జరిగింది. ఉపాధ్యక్షులుగా చొప్పరి కొమ్మాలు, ప్రధాన కార్యదర్శిగా కానుగుల స్వామి, సహాయ కార్యదర్శి వై.కుమారస్వామి, కోశాధికారి చొప్పరి రవి, శిరిడి చిట్టి ముద్రబోయిన నర్సింహస్వామి, కమిటీ సభ్యులు సిహెచ్ చిరంజీవి, గురుమూర్తి, సమ్మయ్య, సురేష్, సుధాకర్‌లను ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బోల్ల కొమురయ్య ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మికులకు ఏమి చేయడం లేదన్నారు. అర్హులైన వారికి పెన్షన్లు మంజూరి చేసి ఆదుకోవాలన్నారు. 29 చట్టాలను తొలగిస్తూ నాలుగు చట్టాలను ప్రవేశపెట్టి కార్పొరేట్ సంస్థలకు ఉపయోగపడే విధంగా చేయడం జరిగిందన్నారు.

## అయ్యప్ప ఆలయంలో మహాపడిపూజ



భువనగిరి టౌన్, జనవరి 01 ప్రభాతవార్త:

భువనగిరిలోని శబరినగర్‌లోగల శ్రీహరి హరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయం నూతన సంవత్సరం పురస్కరించుకుని అయ్యప్పస్వామికి అఖండ నెయ్యి అభిషేకం, మహాపడిపూజ నిర్వహించారు. ఈ పూజకు పెద్దఎత్తున భక్తులు హాజరై పూజలు నిర్వహించారు.




## కేజీబీవీలో న్యూ ఇయర్ వేడుకలు

పాల్వంచ, జనవరి 1 - ప్రభాతవార్త:



2023 నూతన సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా ఆదివారం యూరో ఎంటర్‌ప్రైజెస్ ఆధ్వర్యంలో పట్టణంలోని జర్నలిస్టు కాలనీలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో నూతన సంవత్సర



వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళా విద్యార్థుల సమక్షంలో యూరో ఎంటర్‌ప్రైజెస్ మేనేజర్ హరిబాబు, నాగలక్ష్మిలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంధ్యారాణి, మాధవి, రేణుక, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ప్రజావాణి రద్దు

కొత్తగూడెం, జనవరి 1 - ప్రభాతవార్త:

అన్ని శాఖల జిల్లా అధికారులు వైకుంఠ ఏకాదశి ఉత్సవాల విధుల నిర్వహణలో ఉన్నందున 2వ తేదీ సోమవారం జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు డీఆర్‌వో అశోక్ చక్రవర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ సేమస్యలు ధరఖాస్తులు ఇవ్వడానికి కలెక్టరేట్‌కు రావొద్దని, అధికారులు ఎవరూ అందుబాటులో ఉండరని చెప్పారు.

## జీఎస్ఆర్ ట్రస్టు క్యాలెండర్ ఆవిష్కరణ

లక్ష్మీదేవిపల్లి, జనవరి 1 - ప్రభాతవార్త:



డాక్టర్ జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి అంజి, మోదుగు జోగారావు, హరి, జగడం కిరణ్, గడల నరసింహారావు,భరత్, హర్షిత్, జీవీఆర్ ప్రసాద్, శంకర్, వినోద్, గోపి, గౌడ్‌లు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న ఎడవల్లి

పాల్వంచ, జనవరి 1 - ప్రభాతవార్త:

నూతన సంవత్సరం సందర్భంగా మండలంలోని శ్రీ పెద్దమ్మతల్లి ఆలయంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ పాల్గొని పూజలు చేశారు. అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఆయనకు ప్రత్యేక గోత్రనామార్చనలు చేసి తీర్ధ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో నూకల రంగారావు, చారి, కొండ వెంకన్న గౌడ్, రాం నాయక్‌లు పాల్గొన్నారు.



# శ్రీనన్న సైన్యం చూద్దాం రారండో

### -శుభాకాంక్షలు పేరుతో సర్వం

### సిద్ధం చేసుకుంటున్న శీనన్న

చంద్రుగొండ, ప్రభాతవార్త :

మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సైన్యం చూద్దాం రారండి అంటూ మండలంలో ఆదివారం ప్రజాప్రతినిధుల నుండి టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అందరూ వందల సంఖ్యలో సుమారు 40 నుండి 50 కార్లలలో రైతు సమస్య సమితి జిల్లా అధ్యక్షుడు అంకిరెడ్డి,





కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శీనన్నను కలిసేందుకు తరలివెళ్ళారు. ఖమ్మంలోనే తన నివాసంలో ఆత్మీయ సమ్మేళన సభ సమావేశం నిర్వహించి ఉమ్మడి జిల్లాలలోనే వేల సంఖ్యలో శ్రీనన్నకు శుభాకాంక్షలు తెలిపేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలుస్తుంది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాలలో ఉన్న శ్రీనన్న అభిమానులు అందరూ ఒకే సభ వేదికపై కలుసుకుని శ్రీనన్నకు శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుసుకున్నారు. అనంతరం మరో 8 నెలల్లో ఎలక్షన్‌లో ఉన్నందున శ్రీనన్న అతను సైన్యానికి తన బలాన్ని చూపెట్టుకునేందుకు ఈ మ్మేళన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు సమాచారం. వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా పోటీ చేస్తానని అంటూ ఇప్పటికే శ్రీనివాసరెడ్డి స్పష్టం చేసిన సందర్భాలు ఉన్నాయి. గత ఐదు సంవత్సరాల నుండి పార్టీలోనే ఉంటూ ఏ పదవి లేకపోయినా టిఆర్ఎస్‌లోని ఉంటూ కార్యకర్తలకు అండగా ప్రతి రోజు వివిధ కార్యక్రమాలతో ప్రజాధారణ పెంచుకుంటూ ఎన్ని అవమానాలు ఎదురైనా పార్టీలోనే ఉంటూ పార్టీ అధిష్టానం పెట్టిన గీత దాటకుండా నిత్యం ప్రజలతో ఉంటూ కార్యక్రమాలు చేస్తున్న శ్రీనివాసరెడ్డి పార్టీ మారుతాడు అన్నట్లు వివిధ పత్రికలలో వార్తలు వచ్చిన ఇంతవరకు సహనంతో ఉన్న శ్రీనివాసరెడ్డి వచ్చే ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ కావచ్చు లేక ఏ పార్టీ అయినా కావచ్చు ఏది ఏమైనా పోటీ చేయడం మాత్రం ఖాయం అంటూ ఇప్పటికే వారి అభిమానులకు సంకేతాలు వెళ్ళాయి. అందులోనే భాగంగా తాను వెంట ఉన్న జన బలమును చూపెట్టుకుంటున్నట్లు చెప్పకనే చెప్పవచ్చును. ఉమ్మడి జిల్లాలలోని మండలాలలో పోలిస్టే చంద్రుగొండ మండలంలో శ్రీనివాసరెడ్డి అభిమానులు ఎక్కువగానే ఉన్నట్లు తెలిపే అందుకు ఆదివారం చంద్రుగొండ మండలంలో నుండి వందల సంఖ్యలో శ్రీనివాసరెడ్డికి శుభాకాంక్షలు తెలిపి అందుకు ప్రజాప్రతినిధుల మరియు కార్యకర్తలు నాయకులు 50 కార్లలో చంద్రుగొండ ప్రధాన సెంటర్ నుండి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జై అంటూ తరలి వెళ్ళుటను ఉదాహరణగా అని చెప్పవచ్చును.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రాపోలు రమేష్

పాల్వంచ క్రైం, జనవరి 1 - ప్రభాతవార్త:



పాల్వంచ పట్టణం రెజీనా కాన్వెంట్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో పాల్వంచకు చెందిన రాపోలు రమేష్ మృతి చెందారు. పట్టణంలోని ప్రశాంత్‌నగర్ కాలనీకి చెందిన రాపోలు రమేష్ పెద్దమ్మతల్లి గుడికి తన బైక్‌పై వెళ్లి తిరిగి వస్తుండగా రోడ్డుపై ఉన్న వంపులను గమనించలేకపోగా బండి స్కిడ్ అయి డివైడర్‌పై ఉన్న పోల్‌కి తగిలి డివైడర్ అంచులకు తల గట్టిగా తలగడంతో తల పగిలి అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

## నిరుపేద ముస్లీం కుటుంబానికి పెళ్ళి ఖర్చు నిమిత్తం ఆర్ధిక సహాయం

### మానవత్వం చాటుకున్న పల్లా కిరణ్

### ఒకరికి సహాయం చేస్తూ నూతన సంవత్సరం ప్రారంభం

ఖమ్మం కార్పొరేషన్, జనవరి 1, ప్రభాతవార్త :



నూతన సంవత్సరం మొదటి రోజు ఎవ్వరికైనా సహాయం చేస్తూ నూతన సంవత్సరాన్ని ప్రారంభించాలనే ఉద్దేశ్యంతో ఓ నిరుపేద ముస్లీం కుటుంబానికి పెళ్ళి ఖర్చుల నిమిత్తం పల్లా కిరణ్ ఆదివారం ఆర్ధిక సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఖమ్మం నగరంలోని గాంధీ పార్క్ దగ్గర్లో గల రామకృష్ణనగర్‌లో నివాసం ఉంటున్న ఎస్‌కె సాహిని చిన్న కుమార్తె సన వివాహం నిమిత్తం ఆదివారం తన స్వగృహంలో పల్లా కిరణ్ ఆర్ధిక సహాయాన్ని అందచేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆ ముస్లీం కుటంబం హసినా భర్త చనిపోయి అండగా ఎవ్వరు లేకపోవడంతో ఇటీవల చిన్న కుమార్తెకు పెళ్ళ నిశ్చయమవడంతో ఆర్ధిక సహాయం కొరకు పల్లా కిరణ్‌ను ఆశ్రయించగా సహృదయంతో వెంటనే స్పందించి వారి ఇబ్బందులు తెలుసుకుని పెళ్ళి ఖర్చుల నిమిత్తం ఆర్ధిక సహాయం చేశారు. దీనికి గాను తమ కుటుంబానికి అండగా నిలిచి కష్ట సమయంలో ఆదుకున్నందుకు పల్లా కిరణ్‌కు అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న నాయకులు

చుంచుపల్లి, జనవరి 1 - ప్రభాతవార్త:



పాత పాల్వంచలోని ఎమ్మెల్యే నివాసంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో మండల ప్రజా ప్రతినిధులు, ఎంపీపీ పాల్గొన్నారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు దంపతులకు ఎంపీపీ బాదావత్ శాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ ఆరీఫ్‌ఖాన్, ఖయ్యూం భాయ్, కుమార్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం అయ్యప్పస్వామికి ఎంతో ప్రీతికరం: కొత్వాల

పాల్వంచ, జనవరి 1 - ప్రభాతవార్త:

అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం అన్నదాన ప్రభువు అయ్యప్పకు ఎంతో ప్రీతికరమని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ , అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ సభ్యుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయంలో అన్నదాన సత్రంలో గత రెండు నెలలుగా అయ్యప్పలకు నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ముగించారు. చివరి రోజు ఆలయ పూజారి బృందావన్ నర్సింహామూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. సుమారు 500 మంది దీక్షాపరులకు నిత్యం రెండు నెలలుగా రుచికరమైన భోజనాన్ని పెట్టారు. ఈ కార్యక్రమంలో కాల్వ భాస్కర్‌రావు, బందెల శ్రీనివాసరావు, పాండురంగాచారీ, రెడ్డిళ్ల రాజలింగం, మల్లెల నాగేందర్, కుమార్, రాజు, నాయుడు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ఎస్పీ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**- శుభాకాంక్షలు**

**తెలిపిన ఎస్పీ వినీత్**

కొత్తగూడెం క్రైం, జనవరి 1 - (ప్రభాతవార్త): జిల్లా ఎస్పీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లాలో పనిచేసే పోలీస్ అధికారులు, సిబ్బంది విభాగాల వారీగా జిల్లా ఎస్పీకి పుష్పగుచ్ఛాలు, స్వీట్లు అందజేసి మర్యాద పూర్వకంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్పీ కేకలను కట్ చేసి పాల్గొన్న అధికారులతో ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఆపరేషన్స్ టి.సాయిమనోహార్, కొత్తగూడెం డీఎస్పీ వెంకటేశ్వరబాబు, ఇల్లెందు డీఎస్పీ రమణమూర్తి, మణుగూరు డీఎస్పీ రాఘవేంద్రరావు, పాల్వంచ డీఎస్పీ సత్యనారాయణ, ఏఆర్ డీఎస్పీ విజయ్‌బాబు, డీసీఆర్‌బీ డీఎస్పీ నందీరామ్, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.






## బీసీలకు 27 శాతం రిజర్వేషన్లేనా.?

**- సంతకాల సేకరణలో బీఎస్పీ**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్**

కొత్తగూడెం, జనవరి 1 - (ప్రభాతవార్త):



రాష్ట్రంలో బీసీ వర్గాల జనాభా 50 శాతానికి పైగా ఉంటే విద్య, ఉద్యోగ తదితర రంగాల్లో బీసీలకు 27 శాతం మాత్రమే రిజర్వేషన్లు అమలవుతున్నాయని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. బీసీలకు రిజర్వేషన్లు పెంచాలనే డిమాండ్‌తో ఆదివారం పట్టణంలో బస్టాండ్ వద్ద సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. బీసీ కులగణన చేపట్టి బీసీలకు రిజర్వేషన్లు 50 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. 75 ఏండ్లుగా బీసీలకు తమ వాటా దక్కట్లేదన్నారు ఈ కార్యక్రమంలో గందం మల్లికార్జున్‌రావు, బాపనపల్లి కల్యాణ్, వంగా రవిశంకర్, నాగుల రవికుమార్, కోమలి, రుక్మిణిలు పాల్గొన్నారు.

## టీబీజీకేఎస్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

కొత్తగూడెం టౌన్, జనవరి 1 - (ప్రభాతవార్త):



రామవరం టీబీజీకేఎస్ ఏరియా కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్‌లో రాష్ట్ర నాయకుడు ఊకంటి గోపాలరావు పాల్గొని కేక్ కట్ చేశారు. అందరూ నాయకులు ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ సెక్రటరీ కూసన వీరభద్రం, గోపు కుమారస్వామి, మోహన్‌రెడ్డి, రవీందర్, చిలక రాజయ్య, ఎస్‌కే గౌస్, చెరిపల్లి నాగరాజు, ఎండీ సత్తార్‌పాషా, శనిగరపు కుమార్, నటరాజ్, సుద్దాల నరసింగం, నాయకులు తాండ్ర నాగబాబు, వెజ్జాల శ్రీనివాస్, డి.శంకర్‌బాబు, హైదర్ ఆలీ, కొమరయ్య, రాజేష్, త్రిపాటి, హనోక్‌రాజు, చంద్రమోహన్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## సశాస్త్రీయ విధానమే జన విజ్ఞానం: జేవీవీ మహాసభలో వక్తలు

కొత్తగూడెం టౌన్, జనవరి 1 - (ప్రభాతవార్త): ప్రతీ ఒక్కరూ శాస్త్రీయ ఆలోచనా విధానం కలిగి ఉన్నప్పుడు మాత్రమే, సమాజం అభివృద్ధి చెందుతుందని పలువురు వక్తలు పేర్కొన్నారు., శనివారం రాత్రి ప్రకృతి ఆశ్రమంలో ఏర్పాటు చేసిన జన విజ్ఞాన వేదిక జిల్లా మహాసభలో పలువురు పాల్గొని ప్రసంగించారు. ప్రపంచంలో గూడుకట్టుకు పోయిన అంధ విశ్వాసాలు, చాందస భావాలను రూపుమాపినప్పుడు మాత్రమే సమాజం ముందుకు పోతుందని వారు పేర్కొన్నారు. అశాస్త్రీయమైన ఆలోచనలను చేదిస్తూ, శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానాన్ని సమాజానికి అందించడం కోసం ఎంతోమంది తమ జీవితాలను త్యాగం చేసి గొప్ప ఆవిష్కరణలు గావించారన్నారు. వారికి రుణపడాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మొక్కల వెంకటయ్య, మారపాక రమేష్, బీవీఎల్ కుమార్, ఊటుకురి పురుషోత్తమరావు, గుంపడపనేని సతీష్, జేబీ శౌరి తదితరులు పాల్గొన్నారు.




## వనమా ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

కొత్తగూడెం, జనవరి 1 - (ప్రభాతవార్త):



అశేష జనవాహిని మధ్య ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. పాత పాల్వంచలోని తన నివాసంలో 10 వేల మంది ప్రజల సమక్షంలో భారీ ఎత్తున వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే కేక్ కట్ చేసి అందరికీ స్వీట్లు పంచారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, కొత్వాల శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు పాల్గొన్నారు.

# పొంగులేటి క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

కొత్తగూడెం, జనవరి 1 - (ప్రభాతవార్త): ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగ ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, రాష్ట్ర నాయకులు ఊకంటి గోపాలరావు, ఆళ్ల మురళి, తూము చౌదరి నేతృత్వంలో కొత్తగూడెం ఏరియా టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ ఆధ్వర్యంలో టీబీజీకేఎస్ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు, టీఆర్ఎస్, అభిమానులు, శ్రేయోభిలాషులు, అత్యధికంగా, పొంగులేటి శ్రీనన్న క్యాంపు కార్యాలయంలో పాల్గొని ఆయనకు పూలదండలు వేసి బొకేలతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజినల్ సెక్రటరీ కూసన వీరభద్రం, గోపు కుమారస్వామి, మోహన్‌రెడ్డి, రవీందర్, చిలక రాజయ్య, ఎస్‌కే గౌస్, చెరిపల్లి నాగరాజు, ఎండీ సత్తార్‌పాషా, శనిగరపు కుమార్, నటరాజ్, సుద్దాల నరసింగం, నాయకులు తాండ్ర నాగబాబు, వెజ్జాల శ్రీనివాస్, డి.శంకర్‌బాబు, హైదర్ ఆలీ, కొమరయ్య, రాజేష్, త్రిపాటి, హనోక్‌రాజు, చంద్రమోహన్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.




## నూతన సంవత్సర వేడుకల్లో ప్రజా ప్రతినిధులు

లక్ష్మీదేవిపల్లి, జనవరి 1 - (ప్రభాతవార్త): ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఇంట్లో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో మండల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొల్లు పద్మ, కొట్టి వెంకటేశ్వరరావు, భూక్యా స్వాతి, తరాల రాంమూర్తి, గణేష్, కొల్లు కొండల్‌రావు, రాంజీ, వినోద్, ఐకె సత్యనారాయణ, మధు, సర్పంచ్ బలరాంనాయక్‌లు పాల్గొన్నారు.



# బైరి నరేష్‌పై పీడీయాక్టు నమోదు చేసే దమ్ము పోలీసులకు ఉందా

లక్ష్మీదేవిపల్లి, జనవరి 1 - (ప్రభాతవార్త): బైరి నరేష్‌పై పీడీ యాక్టు నమోదు చేసే దమ్ము తెలంగాణ పోలీసులకు ఉందా అంటూ బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ అన్నారు. హిందు దేవతల చరిత్రపై అసభ్యంగా మాట్లాడి హిందువుల మనోభావాలను దెబ్బతీసిన వాడిపై పీడీ యాక్టు కింద కేసు నమోదు చేయాలని, ఓ మతంపై అసభ్యంగా మాట్లాడితే ఎమ్మెల్యే రాజాసింగ్‌పై నమోదు చేశారు. అదే విధంగా వీడిపై కూడా నమోదు చేయాలని హిందూ భక్తుల తరపున కోనేరు సత్యనారాయణ డిమాండ్ చేస్తున్నారు. శ్రీనగర్‌కాలనీ 4వ లైన్ అయ్యప్పస్వామి సన్నిధానంలో అయ్యప్ప స్వాములను ఉద్దేశించి మాట్లాడారు. వాడిపై పీడీ యాక్టు నమోదు చేసేవరకు తన పూర్తి మద్దతు తెలుపుతానని చెప్పారు.



# రామయ్య తెపోత్సవ దృశ్య మాలిక

















## లారీ ఓనర్స్ డైరీ ఆవిష్కరణ

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 1:



ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మణుగూరు లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ న్యూ ఇయర్ డైరీ ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, లారీ ఓనర్స్ అసోషియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బివి.రవి, సరెడ్డి రాఘవరెడ్డి, మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, రామిడి రామిరెడ్డి, ఆర్ వెంకటరెడ్డి, లారీ అసోషియేషన్ నాయకులు సురేందర్‌రెడ్డి, ఎసుబాబు, పి.కనకయ్య, బాల సత్యనారాయణ, రామారావు, రామకృష్ణ, లాలు, రాంరెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



నూతన ఆంగ్ల సంవత్సరం 2023 తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) జిల్లా వాల్, టేబుల్ క్యాలెండర్‌లు ఆవిష్కరించారు. క్యాలెండర్‌ల ఆవిష్కరణ అనంతరం జిల్లా అధ్యక్షుడు బుటారి రాజు, ఉపాధ్యాయదర్శిని సంపాదకులు మునిగడప రామాచారి మాట్లాడుతూ .. ఆస్తి మూరెడు ఆశ బారెడు అన్న చందంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారుల తీరు ఉన్నదని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ ఖాళీలను నింపకుండా పాఠశాలలో కనీస సౌకర్యాలు కల్పించబడకుండా విద్యకు అధిక నిధులు కేటాయించబడకుండా, ఎఫ్.ఎల్.ఎన్.సాధన పుస్తకాల ద్వారా రోజుల, నెలల వ్యవధిలో విద్యార్థులందరికి అన్ని సబ్జెక్టులలో సామర్థ్యాలు రావాలని, ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయులపై ఒత్తిడి తెస్తున్నారని అన్నారు. ప్రతిసంవత్సరం వేసవి సెలవులలో బదిలీలు, పదోన్నతులు, ప్రత్యక్ష నియామకాలు చేపట్టడం ద్వారా మాత్రమే విద్యాభివృద్ధి సాధ్యమవుతుందని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు నెలనెలా మొదటి తేదీన జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు తాటి సత్తిబాబు, వివిధ మండలాల బాధ్యులు ఏ.భాస్కర్, కే.ముత్తమ్మ, బి.ప్రకాశరావు, జీ.రాజ్యలక్ష్మి, బి.సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ శాఖ సరఫరాలో అంతరాయం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలో సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏఈ విద్యుత్ వినియోగదారులకు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 33 కేవీలైన్ మరమ్మత్తులలో భాగంగా సోమవారం ఉదయం 9 గంటల నుండి 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని వినియోగదారులు విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ విప్ రేగాకు తేనీటి విందు

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 1:

ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుకు ఆదివారం మణుగూరు పట్టణంలోని సుందరయ్యనగర్ నందు మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు వన్నం కృష్ణమోహన్ ఇంట్లో ఏర్పాటు చేసిన తేనీటి విందులో పాల్గొన్నారు. అనంతరం న్యూ ఇయర్ కేక్ కట్ చేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పట్టణ ప్రముఖులు పిల్లారిశెట్టి హరిబాబు, పీవీ చారి, యూసఫ్ షరీఫ్, ఎం.నాగేశ్వరరావు, పొనుగోటి కిషన్‌రావు, మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ముత్యం బాబు, అడపా



అప్పారావు, బొలిశెట్టి నవీన్, రామిడి రామిరెడ్డి, ఆర్.వెంకటరెడ్డి, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, కవిత, రమాదేవి, చంద్రకళ, మున్నూరు కాపు సంఘం నాయకులు గాండ్ల సురేష్, వై.వెంకటయ్య, గాజుల రమేష్‌కుమార్, గాజుల పూర్ణచందర్‌రావు, రాందాసు, శ్రీను, దర్శనాల శ్రీను, ఎ.నాగేశ్వరరావు, బి.శ్రీనివాసరావు, రంజిత్, సురేంద్ర పటేల్, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ రేగాకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 1:

నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా ఆదివారం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును పలువురు ప్రజాప్రతినిధులు,



అధికారులు, పార్టీ నాయకులు, పలు సంఘాల నాయకులు, అభిమానులు మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో కలిసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. మణుగూరు, అశ్వాపురం, బూర్గంపాడు మండలాల



జడ్పీటీసీలు పోశం నర్సింహారావు, సూదిరెడ్డి సులక్షణ, ప్రముఖ కాంట్రాక్టర్ పీవీ చారి, ముక్కు నర్సా రెడ్డి, విద్యుత్ శాఖ అధికారి ఏడీఈ జీవన్‌కుమార్, ఇరిగేషన్ శాఖ డీఈ జానీలతోపాటు పోలీసు శాఖ అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివాసీ టీచర్స్ అసోషియేషన్ నాయకులు కలిసి న్యూ ఇయర్ క్యాలెండర్ ప్రభుత్వ విప్ రేగా చేతుల మీదుగా ఆవిష్కరించారు. మణుగూరు బార్ అసోషియేషన్ నాయకులు కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. మణుగూరు మండల రెడ్డి సమాఖ్య నాయకులు ఎస్‌కేటీ గ్రూప్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు, మణుగూరు, పినపాక, అశ్వాపురం, బూర్గంపాడు, గుండాల, ఆళ్లపల్లి, కరకగూడెం మండలాల ప్రజాప్రతినిధులు, ఆయా మండలాల



బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, యూత్ నాయకులు కలిసి ప్రభుత్వ విప్ రేగాకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరూ తమ తమ రంగాల్లో విజయం సాధించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

అశ్వాపురం, ప్రభాతవార్త, జనవరి 1:

మండల పరిధిలోని మల్లెలమడుగులో గ్రామంలో ప్రమాదవశాత్తు పూరిల్లు దగ్ధమై నిరాశ్రయులైన గుంజల కృష్ణ నిరుపేద కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు అండగా నిలిచారు. నిరుపేద కుటుంబానికి ఆదివారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు రూ.17,500 ఆర్థిక సహాయం అందజేశారు.



ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల కోడి అమరేందర్, జాలె రామకృష్ణారెడ్డి, సూది రెడ్డి గోపాలకృష్ణారెడ్డి, మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ వార్త క్యాలెండర్ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ రేగా

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 1:

ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 2023 నూతన సంవత్సరం "వార్త" దిన పత్రిక క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రభుత్వ పథకాలు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తూ ప్రజల్లో ఉన్న సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తూ అగ్రగామిగా నిలుస్తున్న "వార్త"కు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుత సమాజంలో అవినీతి, అక్రమాలు నిర్భయం, నిష్పక్షపాతంగా, ప్రజల స్ఫూర్తితో ప్రచురిస్తూ పత్రిక విలువలు కాపాడటంలో



"వార్త" దిన పత్రిక ముందుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, అశ్వాపురం జడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, పినపాక ఎంపీపీ గుమ్మడి గాంధీ, ఆత్మ ఛైర్మన్ పొనుగోటి భద్రయ్య, ప్రముఖ కాంట్రాక్టర్ పీవీ చారి, మణుగూరు, పినపాక స్టాఫ్ రిపోర్టర్లు పిండిగ వెంకట్, ఈరెల్లి కిషోర్‌కుమార్, రిపోర్టర్లు కమటం వెంకన్న, ఎండీ రఫీ, శ్రీను, ఎస్డీ షాబీర్ పాషా, బి.రవిచందర్ పాల్గొన్నారు.

## నిరుపేదలకు దుస్తులు పంపిణీ



కామేపల్లి, జనవరి 1 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం ముచ్చర్ల సర్పంచ్ జాటోత్ జాయ్‌లూసీ ఆధ్వర్యంలో సాలోమ్ చర్చిలో ఆదివారం నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలలో పాస్టర్లు, సంఘస్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. కొత్త సంవత్సరంలో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని దేవుని పేరిట ప్రార్ధన చేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అన్నదానం కూడా చేయడం జరిగింది.



## కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీడీవో



లక్ష్మీదేవిపల్లి, జనవరి 1 - ప్రభాతవార్త:

నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్‌ను ఎంపీడీవోల సంఘం జిలాలన అధ్యక్షుడు రామారావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో విద్యాలత, డీఆర్‌డీవో మధుసూధన్ రాజు, ఎంపీడీవోల సంఘం జనరల్ సెక్రటరీ వీరబాబు, అప్పారావు, నాగేశ్వరరావు, ఆళ్లపల్లి ఎంపీడీవో మంగమ్మ, కరకరగూడెం ఎంపీడీవో డి.శ్రీనివాసరావు, అశ్వారావుపేట ఎంపీడీవో విద్యాధర్‌రావు, జూలూరుపాడు ఎంపీడీవో రవి తదితరులు పాల్గొన్నారు.




## రజక సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు



తల్లాడ, ప్రభాతవార్త, జనవరి 1

మండల పరిధిలోని అన్నారుగూడెంలో చాకలి అయిలమ్మ విగ్రహం ముందు రజకసంఘం ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని రజక సంఘ అధ్యక్షులు తాళ్లూరి చినరాములు, కమిటి నిర్వాహకులు పావురాల కిష్ణయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి రజకుల సమస్యలపై ఐలమ్మ సాక్షిగా ఉద్యమాలకు సిద్దంకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి రాములు, ముచ్చింతల చెన్నయ్య, తాళ్లూరి సాంబ, తాళ్లూరి నరసింహారావు, ముచ్చింత నరసింహారావు పాల్గొన్నారు.

# కామేపల్లిలో ఘనంగా న్యూఇయర్ వేడుకలు



కామేపల్లి, జనవరి 1 ప్రభాతవార్త:

కామేపల్లి మండల వ్యాప్తంగా ఆదివారం న్యూఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సరంను పురస్కరించుకుని ఒకరికొకరు పరస ్పరం శుభాకాంక్షలు తెలిపారు. స్వీట్లు, కేక్‌లు పంపిణీ చేసి సందడి చేసారు. వివిధ ఆలయాల్లో ,మందిరాల్లో ప్రత్యేక ప్రార్ధనా కార్యక్రమాలు నిర్వహించారు. కొత్త సంవత్సరం అన్ని విధాలుగా తమకు మేలు జరగాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ప్రజలు వేడుకున్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది వేడుకల ప్రాధాన్యత కొంత పెరిగింది. అయితే న్యూఇయర్‌ను పురస్కరించుకుని ఇల్లందు ఎంఎల్‌ఏ బానోతు హరిప్రియ కుటిఆర్ఎస్ జిల్లా నాయకులు అంతోటి అచ్చయ్య, కొత్తలింగాల కోటమైసమ్మ ఆలయ కమిటి చైర్మెన్ మల్లెంపాటి శ్రీనివాసరావు, మార్కెట్ కమిటి డైరక్టర్ కేలోతు భాస్కర్‌నాయక్, సర్పంచ్ అజ్మీరా రామదాసునాయక్ తదితరులు కలసి శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్చం అందించి స్వీట్లను పంపిణీ చేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. కామేపల్లి కెజిబివిలో బాలికలు న్యూఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.









## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



జూలూరుపాడు, జనవరి 1 - ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే లావుడ్యారాములు నాయక్ ఆదేశాల మేరకు కేక్ కట్ చేసి బాణసంచా కాల్చారు. మిఠాయిలు పంచారు. ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ నుంచి ప్రజలు భారీ ర్యాలీ నిర్వహజంచారు. ఎమ్మెల్యే నూతన సంవత్సరం కొత్త కలలతో, కొత్త ఆశలతో, కొత్త భావనలను, కొత్త ఆలోచనతో, జీవితంలో మరింత ముందుకు సాగాలని, మరింత ఎత్తు ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్‌నాయకులు యల్లంకి సత్యనారాయణ, లకావత్ గిరిబాబు, ఎంపీపీ లావుడ్యా సోనీ, వైస్ ఎంపీపీ నిర్మల, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు యదళ్లపల్లి వీరభద్రం, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నెకంటి సతీష్, కార్యదర్శి నున్నా రంగారావు, బీఆర్ఎస్ మండల నాయకులు మోదుగు రామకృష్ణ, లావుడ్యా కిషన్‌లాల్, రామిశెట్టి నాగేశ్వరరావు, యల్లంకి పుత్తయ్య, చాపలమడుగు కిషన్‌లాల్, రామిశెట్టి నాగేశ్వరరావు, యల్లంకి పుల్లయ్య, చాపలమడుగు రాంమూర్తి, మాసినేని సత్యం, లతీఫ్, పెండ్యాల శేఖర్, రోకటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

కామేపల్లి, ప్రభాతవార్త:

కామేపల్లి మండలం పాత లింగాల గ్రామంలో నూతన సంవత్సర వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు అందరు సుఖశాంతులతో ఉండాలని, నూతన సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో దేశంలో అధికారంలో రావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మలపాటి సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు రాంరెడ్డి జగన్నాథ్‌రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, డీసీసీబీ డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు, సర్పంచులు కిన్నెర నాగయ్య, బాలునాయక్, మాలోత్ రాంచందర్, విజయమోహన్, ఉప సర్పంచ్ భూక్యా సునీతశ్రీరాములు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేవుండ్ల రామకృష్ణ, బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు భూక్యా లాలునాయక్, చెరుకుమల్ల బుచ్చయ్య, కమటం వీరయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు, బండి నర్సింహారావు, చామంతుల విశ్వనాధం, ఇల్లందు నియోజకవర్గ జనరల్ సెక్రటరీ ముక్తి సాంబశివరావు, యువజన కాంగ్రెస్ నాయకులు నల్లమోతు వెంకటనర్సయ్య, నలబోలు సంగారెడ్డి, కోల వెంకటేశ్వర్లు, దాసరి శ్రీను, సురేష్, భూక్యా బాలునాయక్, దిండిగల్ శబరినాధ్, బానోతు బాబు, మాలోత్ బావ్‌సింగ్, అజ్మీర శివ, దొడ్డ వేణు, ఆలోత్ శివ, లావుడ్యా వినోద్, బత్తుల నాగరాజు, దేవుళ్ళ నాగేశ్వరరావు, కిన్నెర వెంకన్న, చిన్నబాబు, ఆలోత్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.





## ఎంపిజె క్యాలెండర్ ఆవిష్కరణ

నర్సంపేట, జనవరి 1, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలో మూమెంట్ ఫర్ ఫీస్ అండ్ జస్టిస్(ఎంపిజే) డివిజన్ కార్యాలయంలో 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఎంపిజె డివిజన్ అధ్యక్షుడు షేక్ జావిద్ డివిజన్ కమిటీ సభ్యులు క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఎంపిజె ముఖ్య లక్ష్యం ఇండ్లు వృద్దాశ్రమాల్లో నివసించే వృద్దులను తరచూ కలుస్తూ వారికి ప్రాతినధ్య, వహించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం రోజు రోజుకి పెరుగుతున్నవ ఇవిధ రకాల మున్సిపాలిటి సమస్యలను పరిశీలించేందుకు ఎంపిక ప్రయత్నిస్తుందని మతాలకు అతీతంగా మహిళలు పని ప్రదేశాల్లో ఇండ్లల్లో సమాజంలో హింసకు వివక్షతకు గౌరవానికి అసభ్య ప్రవర్తనకు గురికాకుండా ఉండేలా ప్రభుత్వం తగిన చర్య తీసుకోవాలని ఎంపిజే కోరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ సిరాజ్ మహమ్మద్, సంగాని మహమ్మద్, అయుం మహ్మద్‌సలీం పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

నల్లబెల్లి, జనవరి 1, ప్రభాతవార్త

ఆంగ్ల సంవత్సరం నూతన సంవత్సర వేడుకలు మండలంలోని అన్ని గ్రామాల్లో యువత ఘనంగా జరుపుకున్నారు. శనివారం అర్ధరాత్రి వరకు వేడుకలు జరుపుకోవడంతో పాటు నూతన సంవత్సరానికి స్వాగతం పలికి కేక్ కట్ చేయడంతో పాటు మిఠాయిల పంపిణి కార్యక్రమం చేపట్టారు. టిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు పుష్పగుచ్చాన్ని అందించారు. అనంతరం టిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఊడ్గుల ప్రవీణ్‌గౌడ్ జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించి మిఠాయిలు పంపిణి చేశారు.

## చెన్నారావుపేట తొలి మాజీ ఎంపిపి మృతి



చెన్నారావుపేట, జనవరి 1, (ప్రభాతవార్త)

అనారోగ్యంతో చెన్నారావుపేట మండల తొలి మాజీ ఎంపిపి మృతిచెందిన సంఘటన మండలంలోని ఆదివారం నెలకొంది. స్థానిక ముగ్దుంపురం గ్రామానికి చెందిన తొలి మండల పరిషత్ మాజీ అధ్యక్షులు అర్వపల్లి రాజేశ్వర్‌రావు(87) కొంత కాలంగా అనారోగ్యానికి గురయ్యారు. ఈ క్రమంలోనే హన్మకొండలో తన కుమారుడు వద్ద ఉంటున్న రాజేశ్వర్‌రావు శనివారం సాయంత్రం మృతిచెందాడని స్థానికులు పేర్కొన్నారు. కాగా రాజేశ్వర్‌రావు 1984లో మండల పరిషత్ ఆవిర్భవించాక తొలిసారిగా ఎంపిపిగా పార్టీ నుండి ఎంపిపిగా ఎన్నికయ్యారు. అంతకు ముందే రాజేశ్వర్‌రావు చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా పనిచేశారన్నారు. అంతేగాక ముగ్దుంపురం గ్రామానికి సుమారు 30 ఏండ్లుగా గ్రామ సర్పంచ్‌గా పనిచేశారన్నారు. వీరితో పాటే శ్రీరామ రైతు విత్తన పరపతి సంఘానికి బాధ్యుడిగా పనిచేయడమే గాక భారతీయ పురుషుల పొదుపు సంఘానికి స్థలాన్ని ఉచితంగా అందించాడన్నారు. రాజకీయాల్లో ఉంటూనే మరోపక్క పేద ప్రజల సంక్షేమానికి ఎంతో కృషి చేశాడన్నారు. ఆయన చేసిన సహకారం ప్రోత్సాహంతోనే ముగ్దుంపురంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశాడన్నారు.

### పలువురి సంతాపం...

కాగా విషయం తెలుసుకున్న పలువురు నాయకులు ముగ్దుంపురానికి వెళ్లి రాజేశ్వరావు మృతిపట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో రెడ్డి సంక్షేమ సంఘం జెపిసి కార్యదర్శి గోపు జైపాల్‌రెడ్డి, నర్సంపేట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నామాల సత్యనారాయణ, చెన్నారావుపేట మాజీ సొసైటి చైర్మన్ రాదారపు సాంబరెడ్డి, సిద్దార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్‌రెడ్డి, సుధాకర్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క కార్యకర్త సంక్షేమానికి కృషి చేస్తాం: ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి



నర్సంపేట, జనవరి 1, (ప్రభాతవార్త)

ప్రమాధవశాత్తు మరణించిన కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడానికి బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. నర్సంపేట నియోజకవర్గంలోని నర్సంపేట మండలం జీజీఆర్‌పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త తుత్తురు బసవరాజం రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యురైన తుత్తురు లచ్చమ్మకి రూ. 2లక్షల విలువైన పార్టీ ప్రమాధబీమా చెక్కును నేడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ అంటే భరోసా, బీఆర్ఎస్ అంటే భద్రత, బిఆర్ఎస్ అంటే సంక్షేమం, బిఆర్ఎస్ అంటు సుస్థిర పాలన, ఈ రోజు నర్సంపేట నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న కార్యకర్త, ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు పార్టీద ఆర్రా రూ.రెండు లక్షల రూపాయల చెక్కుల పంపిణి చేశారు. టిఆర్ఎస్ అధ్యక్షుడు ముఖ్యమంత్రి కేసిఆర్ ముందస్తు చూపుతో కార్యకర్తల కుటుంబాల్లో ఏదైనా జరగరాదని జరిగితే వారి కుటుంబం సంక్షేమంపై ప్రభావం పడోద్దని పార్టీలో సాధారణ సభ్యత్వం అయినా క్రియాశీల సభ్యత్వమైన సభ్యులు ఎవరైనా ప్రమాధవశాత్తు మరణిస్తే ఆ కుటుంబానికి రూ. రెండు లక్షల బీమా సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎంపిపిలు, జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దార్థ గురుకులంలో నూతన సంవత్సర వేడుకలు

చెన్నారావుపేట, జనవరి 1, (ప్రభాతవార్త)

స్థానిక సిద్దార్థ గురుకుల విద్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ కందిగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కర్నాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు భద్రు, రమేష్, కృష్ణమోహన్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

### చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు -అలరించిన రంగవల్లులు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు

దమ్మపేట, జనవరి 1 (ప్రభాతవార్త)

నూతన సంవత్సర వేడుకలను దమ్మపేట మండల వ్యాప్తంగా ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. నూతన ఏడాదికి స్వాగతం పలికేందుకు గాను మహిళలు, యువత తమ తమ ఇంటి ఆవరణలో వివిధ రకాల రంగవల్లులను వేశారు. పలు ప్రధాన వీధుల్లో వేసిన వివిధ రకాల ముగ్గులు చూపరులను ఆకట్టుకున్నాయి. అదే విధంగా యువత నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పలుచోట్ల నూతన ఏడాది కేక్‌ను కట్‌చేసి సంబురాలు చేసుకున్నారు. మండల కేంద్రం దమ్మపేటతో పాటు మండలంలోని పలు ప్రార్ధనామందిరాల్లో ప్రత్యేక ప్రార్ధనలుచేశారు. అదే విధంగా పట్టణంలోని దేవాలయాలు ఆదివారం భక్తులతో కిటకిటలాడాయి. పోలీస్‌లు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా శనివారం రాత్రి పటిష్ట చర్యలు చేపట్టారు.

## కాంగ్రెస్ ఫ్లెక్సీలు చింపిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలి



నర్సంపేట, జనవరి 1, (ప్రభాతవార్త)

క్రిస్మస్, 2023 జనవరి 1 సంక్రాంతి పర్వదినాలను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని సీఎస్ఐ చర్చి పక్కన మహాత్మగాంధీ విగ్రహం వద్ద పట్టణ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలను నిన్నటి రోజు రాత్రి చించివేసిన వారిని సిసిఫుటేటేజ్ ద్వారా గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని నర్సంపేట పోలీస్‌స్టేషన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ మున్సిపాలిటి ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలతో ప్రజలు ప్రభుత్వంపై విరక్తి చెందారని ఓటమి తప్పదనే అక్కసుతో అంతర్గతంగా ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై పెరుగుతున్న ఆదరణను జీర్ణించుకోలేని చేతగాని సన్యాసులు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను కొంత మంది అధికార పార్టీ నాయకుడి అండదండలతో అమాయకులను పురమాయించి అర్ధరాత్రి వేళ చించారని ఆరోపించారు. పోలీసులు చిత్తశుద్దితో దుండగులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని, మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే భౌతిక దాడులు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎలకంటి విజయకుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ములుకల సాంబయ్య, వేముల సారంగంగౌడ్, దండం రతన్‌కుమార్, యూత్ నాయకులు ఉత్తం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు చెక్కుల పంపిణి



చెన్నారావుపేట, జనవరి 1, (ప్రభాతవార్త)

మండలంలోని వివిధ గ్రామాల్లో బాధిత కుటుంబాలకు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదివారం చెక్కులు పంపిణి చేశారు. మండలంలోని ఎలగందుల లక్ష్మి జరుపుల సీతమ్మలు అనారోగ్యానికి గురై ఆర్ధిక ఇబ్బందుల్లో ఉండిపోయారు. వీరు ముఖ్యమంత్రి సహాయనిధి క్రింద దరఖాస్తు చేసుకోగా వారిపేరా మంజూరైన రూపాయలు 30వేలు, 60వేల చెక్కులను పంపిణి చేశారు. అనంతరం ఎమ్మెల్యే వారిని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కుండె మల్లయ్య, జిల్లా కోఆప్షన్ ఎండి.రఫి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు విజేందర్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు కందగట్ల సాంబయ్య, కంకల మల్లయ్య, కుసుమ నరేందర్, భూక్య లింగం, మాదారపు శ్రీనివాస్, లాలు తదితరులు ఉన్నారు.




## దిబ్బగూడెం చర్చిలో నూతన సంవత్సర వేడుకలు



అశ్వారావుపేట రూరల్, జనవరి 1 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని మల్లాయిగూడెం పంచాయతీలో గల దిబ్బగూడెంలో గల సియోన్‌ప్రార్థనా మందిరంలో 2023 నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం రాత్రి నుండి ఆదివారం వరకూ ప్రార్థనామందిరంలో క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ క్రమంలో దేవునియందు భక్తిప్రపత్తులతో మత పెద్దల ఆధ్వర్యంలో ఆరాధనలు చేయడం, కేక్ కట్‌చేయడం జరిగింది. దేవుని గీతాలు ఆలాపన, పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అల్లిగూడెం, దిబ్బగూడెం, రామన్నగూడెం చెందిన సుమారు 350మందికి పైగా సంఘస్తులు పాల్గొని ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో మల్లాయిగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ నారం రాజశేఖర్, పాస్టర్‌లు ఎస్ సియోన్‌కుమార్, నెహ్రూ, దావీదు, సాల్మన్ రాజు, ప్రభుదాస్, సువార్త, చిన్నలక్ష్మి, కీర్తిబాబు, రమేష్, డేవిడ్, జైపాల్, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## తాపీ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



దమ్మపేట, జనవరి 1 (ప్రభాతవార్త):

దమ్మపేటలో శ్రీ లక్ష్మి గణపతి తాపీ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక ఆదివారం జరిగింది. నూతన కమిటీ గౌరవ అధ్యక్షునిగా బెక్కం వెంకటేశ్వరరావు, ప్రెసిడెంట్‌గా బెక్కం సామేలు, సెక్రటరీగా జంగుబల్లి నాగ ఆంజనేయులు, కోశాధికారిగా రామిశెట్టి దయాకర్, వైస్ ప్రెసిడెంట్‌గా మురికి రాంబాబు, సహాయ కార్యదర్శిగా పొదిలి రాజు, రాయల వెంకటేశ్వరరావులతో పాటు మరో ఏడుగురి కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌతా వెంకన్న, నర్సింహారావు, చవ్వా దుర్గారావు, సుంద్రు శ్రీను, శోభనాద్రి, వెంకన్న, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్న సున్నం నాగమణి



దమ్మపేట, జనవరి 1 (ప్రభాతవార్త):

మండల పరిధిలోని నాగుపల్లి గ్రామంలో గల చర్చిలో జరిగిన నూతన సంవత్సర ప్రార్ధనలో టిపిసిసి సభ్యురాలు సున్నం నాగమణి ఆదివారం పాల్గొన్నారు. ఈ క్రమంలో చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్న అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొదిలి జ్యోతి, వెలివేల శ్రీనివాసరావు, చీకటి శ్రీనివాసరావు, చర్చి ఫాదర్ శ్రీనివాసరావు, భూక్యా రాంబాబు, ఆంగోతు కృష్ణ, అశోక్, నునావత్ కృష్ణ, చెన్నారావు, సాయి, దుర్గ, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# చెడు వ్యసనాలకు గురికాకుండా భవిష్యత్‌పై దృష్టి సారించాలి

***కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 1***

యువత చెడు వ్యసనాలకు గురికాకుండా తమ ఉజ్వల భవిష్యత్‌కోసం క్రమశిక్షణతో మెలగాలని కారేపల్లి ఎస్‌ఐ పి రామారావు అన్నారు. సింగరేణి మండలం మాదారంలో ప్రభు ఏసు ప్రార్ధనామందిరంలో ఆదివారం జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. పాస్టర టి పురుసోత్తమచౌదరి జిల్లా టిసిసి అధ్యక్షులు తన్నీరు మధుసూధన్‌రావు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కారేపలి ఎస్‌ఐ మాట్లాడుతూ సన్మార్గంలో పయనించే క్రమంలో తాము నమ్ముకున్న దైవం సాక్షిగా సమాజ ఉన్నతికోసం కృషి చేయాలన్నారు. తల్లిదండ్రుల మనోబావాలకు అనుగుణంగా నడుచుకుంటూ తమ ఉజ్వల భవిష్యత్ సరైన మార్గంలో పయనించే క్రమంలో తమ విధానాలను పాటించాలన్నారు. ఈ వేడుకల్లో పాస్టర్ పురుషోత్తమచౌదరి మాట్లాడుతూ ప్రేమ, కరుణ,



శాంతికి ప్రతిరూపాలేనని ప్రపంచానికి చాటిన ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి దిక్సూచిగా పనిచేసు ్తన్నాయన్నారు. ప్రతి ఒక్కరు ప్రేమగుణం అలవర్చుకుని ఇతరులకు తమకున్న దానిలో ఎంతో కొంత సహాయ సహకారాలు అందివ్వాలన్నారు. శత్రువునైనా క్షమించే గొప్ప గుణం, సాటి మనుషుల పట్ల ప్రేమ, కరుణ, సహనం అనే సద్గుణాలను అలవర్చుకోవాలన్నారు. కాలాన్ని నిందించకుండా క్రమపద్ధతిలో జీవనవిధానం కొనసాగించాలని పిలుపునిచ్చారు. మానవుడు తన జ్ఞానంతో సృష్టించుకున్న అనేక మతాల పండుగల వలె కాక



నూతన సంవత్సరం ప్రపంచంలోని అందరూ ఎంతో సంతోషంగా నిర్వహించుకునే పండుగ అన్నారు. నూతన సంవత్సరంలో ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు ప్రభు ఏసు ప్రార్ధనామందిరం ద్వారా ప్రజాసేవలో నిమగ్నమై పనిచేస్తున్నామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కిషన్‌లాల్, సంఘం నాయకులు రాము, విజయ్, వీరారెడ్డి, బాలాజీ, సక్రు, కొల్లి శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకల్లో బిఆర్‌ఎస్ భారీ ర్యాలీ

***కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 1***

మండల బిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. మండల పరిధిలోని వివిద పంచాయతీల నుండి



సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. మండల పార్టీ అద్యక్షులు పెదబోయిన ఉమాశంకర్ ఆధ్వర్యంలో బాణాసంచా కాలుస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ తల్లి, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసారు. బస్టాండ్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నేతలు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బిఆర్‌ఎస్‌పార్టీ అధికారం చేపడుతుందని చెప్పారు. 3వ సారి సిఎంగా



కేసిఆర్, రెండో సారి వైరా శాసనసబ్యులుగా లావుడ్యా రాములునాయక్ గెలుపు ఖాయమన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్రప్రభుత్వం కోట్లాది రూపాయల వ్యయంతో పూర్తిచేసిన ప్రాజెక్టు ఇతర అభివృద్ధి పనులే బిఆర్‌ఎస్ విజయానికి కారణమౌతాయన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రతి కార్యకర్త చురుకుగా పనిచేసి బారీ మెజార్టితో ఎంఎల్‌ఏను గెలిపించాలని కోరారు. అనంతరం పార్టీ కార్యాలయం వద్దకు చేరుకున్న కార్యకర్తలు,నేతలు కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాలోతు శకుంతల, తోటకూరి పిచ్చయ్య, అజ్మీర వీరన్న, ముత్యాల సత్యనారాయణ, రావూరి శ్రీనివాసరావు, పప్పుల నిర్మల, మల్లెల నాగేశ్వరరావు, అడ్డగోడ అయిలయ్య, బత్తుల శ్రీనివాసరావు, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు భూక్యా రంగారావు, మండల ఎంపిటిసిల సంఘ అధ్యక్షులు దారావత్ పాండ్యానాయక్, రైతు



బంధు కన్వీనర్ గుగులోతు శ్రీనునాయక్, సర్పంచ్‌లు బానోతు కుమార్, అజ్మీర అరుణ, తేజావత్ మంగమ్మ లాల్‌సింగ్, మొగిలి ఆదినారాయణ, నాయకులు వాంకుడోతు సక్రు, జాలా సాంబ, రాంకిషోర్‌నాయక్, ఎస్‌కె గౌస్‌పాషా, యర్రబెల్లి రఘు, వాంకుడోతు నరేష్, మర్సకట్ల రోశయ్య, నాగండ్ల సీతయ్య, దారావత్ మంగీలాల్ , రాందాస్, కిష్టారెడ్డి పాల్గొన్నారు.

# వైరి వర్గాల బలప్రదర్శనగా న్యూఇయర్ వేడుకలు

## -తాజా మాజీ ఎమ్మెల్యే వర్గీయుల కార్యక్రమాలు

***కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 1***

సింగరేణి మండల బిఆర్‌ఎస్ పార్టీలో తాజా మాజీ ఎంఎల్‌ఏ వర్గీయులు పోటాపోటీ కార్యక్రమాలతో నూతన సంవత్సర వేడుకల సాక్షిగా చేపట్టిన కార్యక్రమాలు వైరీ వర్గాల బలప్రదర్శనగా మారాయి. సింగరేణి మండలంలో గత కొంత కాలంగా తాజా ఎంఎల్‌ఏ లావుడా ్య రాములు నాయక్, మాజీ ఎంఎల్‌ఏ బానోతు మదన్‌లాల్ వర్గీయుల మధ్య నెలకొన్న అంతర్గత విబేదాలు బహిర్గతమయ్యాయి, కారేపల్లిలో మండల పార్టీ కార్యాలయంతో పాటుగా మాజీ ఎంఎల్‌ఏ మదన్‌లాల వర్గీయులు క్యాంపు కార్యాలయం ప్రారంభించటంతో ఒకే ప్రాంతంలో రెండు వర్గాల పార్టీ కార్యాలయాలు ఏర్పడడంతో కార్యకర్తలలో గందరగోళ పరిస్తితి నెలకొంది. సింగరేణి మండల బిఆర్‌ఎస్ పార్టీ ఇటీవలే నూతన అధ్యక్షులుగా పి ఉమాశంకర్ , ప్రధాన కార్యదర్శిగా ఇస్లావత్ బన్సీలాల్‌లను నియమించడంతో బిఆర్‌ఎస్



అంతర్గత రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారాయి. తాతా ఎంఎల ఏ వర్గీయులు న్యూఇయర్‌వేడుకలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని 30 మంది సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ముఖ్యనేతలను న్యూఇయర్ వేడుకలను తీసుకరావడంలో సఫలీకృతమయ్యారు. రాబోయే ఎన్నికల్లో ప్రస్తుత ఎంఎల ఏను బారీ మెజార్టితో గెలిపించాలని ముఖ్యనేతలు పిలుపు నిచ్చి కార్యకర్తలో జోష్ నింపారు. ఇదే క్రమంలో మాజీ ఎంఎల్‌ఏ వర్గీయులు సైతం తగ్గేదేలే అంటూ క్యాంపు కార్యాలయం ప్రారంభించుకో వడంతో పాటు కార్యకర్తలను ముఖ్యనేతలను తమ కార్యక్రమాలకు తీసుకొచ్చారు. దీంతో మండలంలో ఒక్కసారిగా తాజా, మాజీ వర్గీయుల మధ్య నెలకొన్న పోటాపోటీ కార్యక్రమాలు తమ నేతల ఆధిపత్యం చాటుకునే విదంగా రాజకీయ



సమీకరణాలు కొనసాగు తున్నాయి.




## క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించిన మదన్‌లాల్ -ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతా



***కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 1***

కారేపల్లిలో ఆదివారం వైరా ఎంఎల్‌ఏ బానోతు మదన్‌లాల్ ఆధ్వర ్యంలో క్యాంపు కారా ్యలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మదన్‌లాల్ వర్గీయులు ర్యాలీతో స్తానిక బస్టాండ్ సెంటర్‌వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నూతన సంవత్సర వేడుకలను కేక్ కట్ చేసి నిర్వహించారు. అనంతరం కా ్యంపు కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో మదన్‌లాల్ మాట్లాడుతూ ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానన్నారు ప్రజలు చూపుతున్న ఆదరణ, మరువలేనిదని,నూతన సంవత్సరంలో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు జడ్పిటిసి వాంకుడోతు జగన్, మాజీ జడ్పిటిసిలు ఉన్నం వీరేందర్‌లు మాట్లాడుతూ వైరా నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేసిన మదన్‌లాల్‌ను రాబోయే ఎన్నికల్లో గెలిపించుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గతంలో చేసిన అభివృద్ధి పనులే నేటికి కొనసాగుతున్నాయని అన్నారు. ప్రజలతో మమేకమై పదవీలో లేకపోయిన తనవంతు బాధ్యతగా వ్యవహరిస్తూ నియోజకవర్గ అభివృద్దే ఎజెండాగా పనిచేసు ్తన్న మదన్‌లాల మరోసారి ప్రజాప్రతినిధిగా ఎన్నిక కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అనుమకోండ రమేష్, ఎంపిటిసి జడల వసంత, జడల వెంకటేశ్వర్లు జమామసీదుకమిటి అధ్యక్షులు ఎస్‌కె గౌసుద్దీన్ గంగరబోయిన సత్యనారాయణ, బానోతు కోటి,డంకెన రవీందర్ పాల్గొన్నారు.

## మంత్రి అజయ్‌కుమార్ కలిసిన మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్‌లాల్




***వైరా, జనవరి01,ప్రభాతవార్త:***

వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ ఆదివారం ఖమ్మంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను నూతన సంవత్సరం సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాదినేని దుర్గాప్రసాద్, ఏడునూతల బుచ్చిరామారావు, దొంతెబోయిన గోపి, తోటకూర వీరబాబు తదితరులు ఉన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణి

***నర్సంపేట, జనవరి 1, ప్రభాతవార్త***

నియోజకవర్గానికి చెందిన 68 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి మంజూరైన రూ.36 లక్షల విలువైన సీఎంఆర్‌ఎస్ చెక్కులను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదివారం పంపిణి చేశారు. వైద్యం చేయించుకునే ఆర్థిక స్థోమత లేని ఎంతో మంది నిరుపేదలకు సీఎం రిలీఫ్‌ఫండ్ వరంలా మారింది. ఆరోగ్యశ్రీ పథకం కింద వర్తించని అనేక రోగులకు సీఎం రిలీఫ్‌ఫండ్ అండ్ ఎల్‌ఓసీ ద్వారా వైద్యం చేయించుకోవచ్చు. తెల్ల రేషన్ కార్డు(లేదా) ఫుడ్ సెక్యూరిటీ కార్డు ఉన్న పేదవారు సీఎం రిలీఫ్ ఫండ్‌కి దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. నేడు నర్సంపేట నియోజకవర్గానికి చెందిన 68 మంది లబ్ధిదారులకు రూ.36 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను



పంపిణి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సీఎం రిలీఫ్‌ఫండ్ మంజూరు విషయంలో మన నర్సంపేట నియోజకవర్గం 3వ స్థానంలో ఉంది. ఏంచేసిన మనం కేసిఆర్ రుణం తీర్చుకోలేమని వారికి మనం ఎల్లవేళలా కృతజ్ఞతతో ఉందామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, ఎంపిపిలు, జడ్పిటిసిలు, మండల పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్లు, ఆర్‌ఎస్‌ఎస్ కన్వీనర్లు, పాల్గొన్నారు.




## జేవీఆర్ ఓసీలో నూతన సంవత్సర వేడుకలు



**సత్తుపల్లి, జనవరి 1, ప్రభాతవార్త:**
నూతన సంవత్సరం సందర్భంగా మండల పరిధిలోని జేవీఆర్ ఓసీలో ఫిట్ సెక్రటరీ జేఎస్ఆర్ మూర్తి ఆధ్వర్యంలో ఆదివారం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఓసీ ప్రాజెక్టు అధికారి వెంకటాచారి హాజరై కార్మికులకు, ఉద్యోగులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తె లియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ దేవదాస్, యూనియన్ నాయకులు చెన్నకేశవనావే. మాధవరెడ్డి, ఉపేంద్రచారి, ఉన్కూనం వెంకటేశ్వర్లు, కంచ శ్రీనివాస్, యూసఫ్, అంబ్రోస్, భానోత్ శ్రీను, రఫి, వెంకటరెడ్డి, దయాకర్, రత్నాకర్, ఏవి రావ్, ఇ. వెంకటేశ్వర్లు, సర్వర్, లింగమూర్తి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



**సత్తుపల్లి, జనవరి 1, ప్రభాతవార్త:**
పట్టణంలోని బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు మున్సిపల్ చైర్మన్ కూసంపూడిమహేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పట్టణ మరియు గ్రామాల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డా హైమావతి శంకర్‌రావు, బీఆర్ఎస్‌పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శుల ఎస్.కె.రఫి, మల్లూరి అంకం రాజు, కౌన్సిలర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## విధులను బాధ్యతగా నిర్వహించడం కూడా సమాజ సేవే



**సత్తుపల్లి, జనవరి 1, ప్రభాతవార్త:**
ఒక ఉద్యోగి తన విధులను బాధ్యతగా అంకిత భావంత నిర్వహించడం సమాజ సేవలో భాగంగానే మనం చూడాలని తెలంగాణ రాష్ట్ర తపాలా శాఖ విశ్రాంత ఉద్యోగి డాక్టర్ జె. సత్యనారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం సత్తుపల్లి తపాలాశాఖ కార్యాలయంలో పోస్ట్ మాస్టర్‌గా ఉద్యోగ విరమణ పొందిన కె. మహేశ్వరరావుకు ఆత్మీయ వీడ్కోలు సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా.సత్యనారాయణ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మహేశ్వరరావు 38 సంవత్సరాలు వివిధ హోదాలలో పనిచేసి పోస్టల్ సేవలను ప్రజలకు అందించారని ఈసందర్భంగా ఆయన సేవలను కొనియాడారు.ముందుగా మహేశ్వరరావు దంపతులకు పూల మాలలు వేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మహేశ్వరరావుకు తోటి ఉద్యోగులు, సిబ్బంది ఆత్మీయ వీడ్కోలు తెలియజేశారు. ఆ కార్యక్రమంలో అసిస్టెంట్ పోస్ట్ మాస్టర్ ప్రసాద్‌రావు, ఆంధ్రప్రదేశ్ సాగునీటి సంఘాల రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల గోపాలకృష్ణ, తపాలాఉద్యోగుల సంఘం జిడిసి రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ, జివి. రమణ, బాల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## వృద్ధులకు రగ్గులు పంపిణీ



**పెనుబల్లి, జనవరి 1, ప్రభాతవార్త**
పెనుబల్లి స్నేహస్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పెనుబల్లి, వేంసూరు మండలాల్లో వృద్ధులకు ఆదివారం రగ్గులను అందజేశారు. స్నేహస్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు, సభ్యులు తోటకూర నాగేశ్వరరావు ఆర్థిక సహాయంతో 40 మంది వృద్ధులకు రగ్గులను పంపిణీ చేశారు. పెనుబల్లి మండల పరిధిలోని సూరయ్య బంజర్, అగ్రహారం గ్రామాలతో పాటు వేంసూరు మండలం, అమ్మపాలెం గ్రామాల్లోని వృద్ధులకు రగ్గులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్ వేముల రవికుమార్, శ్రీనివాసరావు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ తూము శ్రీనివాసరావు



**తల్లాడ, ప్రభాతవార్త, జనవరి 1**
మండలంలోని నూతనకల్లు గ్రామంలో పరిశుద్ధాత్మ మినిస్ట్రీస్ షాలోము వాగ్దాన ప్రార్ధన మందిరం ఆధ్వర్యంలో ఆదివారం వృద్ధాశ్రమాన్ని ఏర్పాటుచేసారు. ఈ వృద్ధాశ్రమాన్ని సర్పంచ్ తూము శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలో ఉండే వృద్ధులకు ఆయ దుప్పట్లు పంపిణీ చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శీతాకాలంలో చలి ఎక్కువగా ఉన్నందున వృద్ధులు అవస్తలు పడుతున్నారని, వాటిని గుర్తించి తాను ఈ దుప్పట్ల పంపిణీని చేసినట్లు తెలిపారు గ్రామాభివృద్ధి కోసం ప్రజలతో మమేకమై వారి సమస్యలు పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమాలంలో ఆలయ నిర్వాహకులు పాస్టర్ సాల్మన్, కరుణ దంపతులు, ప్రసాద్, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇదెక్కడి న్యాయం..?

**-కన్నీటి విలువ తెలియక పోతే ఎలా..?**

**-నూతన సంవత్సరంరోజే కేశవాపురం బాధితుల ఆవేదన**



**తల్లాడ, ప్రభాతవార్త, జనవరి 1**
ఆకలి విలువ కన్నీటి విలువ తెలియని అధికారుల ముందు కంట తడిపెట్టినా ప్రయోజనం లేకపోగా నూతన సంవత్సరం రోజు మరో వివాదానికి తెరలేపి తమపై కక్ష గట్టి, కన్నీరు పెట్టిస్తున్నారని మండల పరిధిలోని కేశవాపురం బాధితులు ఆవేదన వ్యక్తం చేసారు వారం రోజుల క్రితం తాము ప్రభుత్వ స్థలంలో నివాసం ఉంటుండగా తమకు డబుల్ బెడ్‌రూం ఇల్లు రావడంతో తమను ఖాళీ చేయించి తమ స్థలాన్ని క్రీడామైదానానికి కేటాయిస్తున్నామని చెప్పిన అధికారులు ప్రభుత్వ స్థలాలను మరికొందరు ఆక్రమించుకోగా వాటిపై ఫిర్యాదు చేస్తే పట్టించుకోని అధికారులు ఆదివారం తాము నివాసం ఉన్న స్థలం వరకు ఫెన్సింగ్ వేయడంలో అంతర్యమేంటని అధికారులు ఎందుకంతా ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. తాము రెక్కాడితేనేగానీ డొక్కాడని పరిస్థితిలో కుటుంబాలతో జీవనం సాగిస్తుండగా కక్ష గట్టి తమ నివాసాలను ఖాళీ చేయించి అధికారులు ఆటలాడుకుంటున్నారని ఆరోపించారు. ఇదిలా ఉండగా అధికారులు ఇప్పటికైనా ప్రభుత్వ స్థలాలన్నింటిని స్వాధీనం చేసుకోకుండా మెప్పు కోసం పనిచేస్తే మూల్యం చెలి ంచుకోవాల్సి ఉంటుందని బాధితుల పక్షాన అవసరమైతే న్యాయ పోరాటానికి సహకరిస్తామని సిపిఐ(ఎంఎల్-ప్రజాపంథా) మండల కార్యదర్శి



షేక్ లాల్‌మియా, ఇన్నేపల్లి శ్రీను అధికారులను హెచ్చరించారు. ఈ మేరకు బాధితులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆత్మీయ సమ్మేళనానికి కదిలిన కల్లూరు సేన



**కల్లూరు, జనవరి 1, ప్రభాతవార్త**
నూతన సంవత్సరం సందర్భంగా ఖమ్మం ఎస్ఆర్ గార్డెన్‌లో జరిగే పొంగులేటి ఆత్మీయ సమ్మేళనానికి కల్లూరు పట్టణం నుండి కాటేపల్లి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం బాణాసంచా కాల్చి, భారీ కాన్వాయ్‌తో పొంగులేటి, మట్టా, మువ్వా అభిమానులు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మట్టూరి జనార్ధన్, బోడిమెల్లి కృష్ణారెడ్డి, నేపాల్ యాదవ్, సంఘం నాయకుల ఎనుముల రాము, సంపశాల వెంకటకృష్ణ, శమల్ల, అస్సీ, రామకృష్ణ, గోపి, ఖాన్‌ఖాన్‌పేట రవికుమార్, వెంకటేశ్వరరావు, మాజీ ఎంపిటిసి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవుల కాలమాని ఆవిష్కరణ



**కల్లూరు, జనవరి 1, ప్రభాతవార్త**
కల్లూరు మండల పరిధిలోని పెద్దకోరుకొండి, చిన్నకోరుకొండి, వెంకటాపురం, చెన్నూరు, ఎర్రబోయినపల్లి గ్రామాలలో 2023 దైవార్చన క్యాలెండర్లు మత గురువులు జోజిబాబు, నరేష్ ప్రత్యేక ప్రార్ధనలతో ఆవిష్కరించారు. అనంతరం క్రైస్తవ కతోలిక కుటుంబాల వారికి ఆదివారం ఇంటింటికి పంపిణీ చేశారు. మత గురువులు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో క్రైస్తవ కతోలిక బిడ్డలు ఆధ్యాత్మికంగా దేవుని బాటలో నడిచి అభివృద్ధి పొందాలని కోరారు. మాజీ పోప్ బెండ్‌కు అనారోగ్యంతో చనిపోవడం వలన ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆయన కతోలిక క్రైస్తవులకు చేసిన సేవలను కొనియాడుతూ చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో కన్య స్త్రీలు, ఉపదేశకులు, సంఘ పెద్దలు, యువతీ యువకులు, సంఘస్తులు పాల్గొన్నారు. మరియ తల్లి స్వరూపంతో ఊరేగింపు చేస్తూ, బైబిల్ వాక్యాలు, పాటలు, భజన కోలాటాలతో ఉత్సాహంగా, ఉల్లాసంగా ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి.

## ధనుర్మాసం ప్రత్యేక పూజలు



**కల్లూరు, జనవరి 1, ప్రభాతవార్త**
శ్రీ సంతాన వేణుగోపాలస్వామి దేవాలయంలో ధనుర్మాసం సందర్భంగా ముక్కోటిని పురస్కరించుకొని దేవాలయ ఈఓ ఎస్‌విడి ప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక అభిషేక పూజా కార్యక్రమాలు జరిపారు. 149 కలశాలతో పంచామృత అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో అర్చకులు రామాచారి, భక్తులు పాల్గొన్నారు.

# సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలి

**నేలకొండపల్లి, జనవరి 1 (ప్రభాతవార్త):** సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు యలమద్ది లెనిన్ పిలుపు నిచ్చారు. ఆదివారం నేలకొండపల్లిలోని వాసవి భవన్ నందు భక్తరామదాసు సర్వీస్ సొసైటీ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇటీవల మృతి చెందిన సంఘం సభ్యులు ముత్తినేని అనంతరామయ్య, పెండ్యాల రామ్మోహన్‌రావు, వడ్డే వెంకటేశ్వరరావు అకాల మృతి పట్ల సమావేశంలో సంతాపం ప్రకటించారు. ఈ సమావేశంలో జమా,ఖర్చులు,



కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టి ఆమోదించారు. అలాగే, సొసైటీకి చెందిన సభ్యుడు ఒరుగంటి నారాయణరావు కుమారుడు సాయి శ్రవణ్‌కు ఎంబిబిఎస్ (ఏఐఎంఎస్)లో సీటు లభించడం పట్ల అభినందిస్తూ వారిని సభ్యులు శాలువా కప్పి సన్మానించారు. అలాగే, కవి చిలకబత్తిన వీరబాబును కూడా సమావేశంలో సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో భక్తరామదాసు సర్వీస్ సొసైటీ కార్యదర్శి పాలడుగు పూర్ణచంద్రప్రసాదు, కోశాధికారి భువనగిరి యుగంధర్, సభ్యులు కొత్తా జనార్దన్‌రావు, గెల్లా జగన్‌మోహన్‌రావు, వెల్లంపల్లి శ్రీనివాసరావు, మచ్చా రేణుక, మచ్చా రఘుపతిరావు, జివి రమణగుప్తా, వల్లంచెట్ల భాస్కరరావు, లింగస్వామి, పొన్నగాని శ్రీనివాసరావు, తాటికొండ కన్నయ్య, కొంగర ప్రభావతి, జయలలిత, జ్వాల తదితరులు

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**తిరుమలాయపాలెం, (ప్రభాతవార్త):** మాజీ పార్లమెంట్ సభ్యులు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల రైతుబంధు సమితి కన్వీనర్ చావా శివరామకృష్ణ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకకు తిరుమలాయపాలెం మండలం నుండి పొంగులేటి అభిమానులు, బీఆర్ఎస్ కార్యకర్తలు భారీ ఎత్తున కదలి వెళ్ళారు. మొదట కరుణగిరి నుండి పెద్ద ఎత్తున బైక్, కార్ల ర్యాలీ ద్వారా క్యాంప్ కార్యాలయంకు చేరుకున్నారు. చావా శివరామకృష్ణను పొంగులేటి అప్యాయంగా





పలకరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని చావా రామకృష్ణ శాలువాతో ఘనంగా సత్కరించారు. రాబోయే ఎన్నికల్లో మంచి పదవి చేకూరాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు రామ సహాయం నరేష్‌రెడ్డి, బత్తుల రవికుమార్, ఎంపీటీసీ గుగ్గిళ్ళ అంబేద్కర్, కొక్కిరేణి ఉప సర్పంచ్ సిరిగిద్దె ఉపేందర్, కో ఆప్షన్ సభ్యులు షేక్ సైపుద్దీన్, పలువురు సర్పంచులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే, ఎమ్మెల్సీకి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నేతలు

**తిరుమలాయపాలెం, (ప్రభాతవార్త):** నూతన సంవత్సరం వేడుకల సందర్బంగా పాలేరు నియోజకవర్గ శాసనసభ్యులు కందాళ ఉపేందర్‌రెడ్డికి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాత మధుసూదన్‌కి డీసీసీబీ డైరెక్టర్ చావా వేణుగోపాలకృష్ణకి తిరుమలాయపాలెం మండల బీఆర్ఎస్ అధ్యక్షులు భాషబోయిన వీరన్న ఆధ్వర్యంలో కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో వారికి శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా భాషబోయిన వీరన్న మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో వచ్చే





అసెంబ్లీ ఎన్నికలలో పాలేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి గెలుపు నల్లేరు మీద నడికేనని, ఎవ్వరు ఎన్ని కుట్రలు చేసినా పాలేరులో ఎమ్మెల్యే కందాళ గెలుపు ఎవ్వరు ఆపలేరన్నారు. ప్రతి ఒక్క బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆర్మీ రవి, మంచినాయక్, బిక్షంనాయక్, పోలేపొంగు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఫ్లెక్సీ చించి వేత



**చెన్నారావుపేట, జనవరి 1, (ప్రభాతవార్త)** బిఆర్ఎస్ ఫ్లెక్సీ చించివేతకు గురైన సంఘటన మండల కేంద్రం చెన్నారావుపేటలో నెలకొంది. 2023 నూతన సంవత్సర దినోత్సవాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ నాయకులు ప్రధాన రహదారి ఉప్పరపల్లి క్రాస్‌రోడ్డు వద్ద ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. అట్టి ఫ్లెక్సీ శనివారం రాత్రి ఏర్పాటు చేయగా తెల్లవారే సరికి ఫ్లెక్సీ క్రింద చినిగిపోయి ఉండటం విస్మయానికి గురిచేస్తుంది. ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ చినగడం పట్ల ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీలోనే అంతర్గత విభేదాల మూలంగానే ఇలా జరిగి ఉండవచ్చు అంటున్నారు. ఒకరి పార్టీ ఫ్లెక్సీని మరొకరు చించుకోవాల్సింది పోయి ఒకే పార్టీలోని వారే చించివేయడం పట్ల పలు అనుమానాలకు తావిస్తుంది. ఇదే విషయం స్థానిక శాసన సభ్యులు వరకు వెళ్లినట్లు తెలుస్తుంది.

## సాదాసీదాగా నూతన సంవత్సర వేడుకలు

**చెన్నారావుపేట, జనవరి 1, (ప్రభాతవార్త)** 2023 నూతన సంవత్సర వేడుకలు సాదాసీదాగా కొనసాగాయి. శనివారం సాయంత్రం నుండే యువకులు ఎంతో ఉత్సాహంగా ఈ వేడుకలకు సిద్దమయ్యారు. అర్ధరాత్రి 12గంటల వరకు వేచి ఉండి 2022 సంవత్సరానికి వీడ్కోలు పలుకగా నూతన సంవత్సరం 2023ను స్వాగతించారు. యువతీ యువకులతో పాటు విద్యార్థులు 12 దాటగానే కేరింతలు కొడుతూ ఉత్సాహంగా చిందులు వేశారు.

తెల్లవారగానే ఒకరికొకరు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుసుకున్నారు. పోలీస్‌స్టేషన్‌లో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్యగోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో ఎస్ఎస్ తోట మహేందర్‌కు బోకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.

వీరి వెంట బ్లాక్‌కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షులు అమీరోద్దీన్ తదితరులు ఉన్నారు. అలాగే బోడ మాణిక్యతండా గ్రామ సర్పంచ్ బోడ ఆనంద్‌తో పాటు వీరసింగ్ ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంపిణి చేశారు.




## వెంకటరెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే కందాళ



**నేలకొండపల్లి, జనవరి 1 (ప్రభాతవార్త):** ఇటీవల చెరువుమాధారం గ్రామ నందు అనారోగ్యంకు గురైన నాగవెల్లి వెంకటరెడ్డిని ఆదివారం పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి పరామర్శించారు. నాగవెల్లి వెంకటరెడ్డి ఆరోగ్య పరిస్థితులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, మండల నాయకులు వట్టికూటి లక్ష్మణ్, మస్తాన్, తిరుమలరెడ్డి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరులకు నివాళులు



**నేలకొండపల్లి, జనవరి 1 (ప్రభాతవార్త):** 1818 జనవరి ఒకటవ తేదీన భీమ్ కోరేగావ్ యుద్ధంలో అమరులైన వీరులకు ఆదివారం నేలకొండపల్లి నందు మండల మాలమహానాడు అధ్యక్షుడు బట్టపోతుల ప్రకాశం ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటం వద్ద పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వంగూరి ఆనందరావు, పగిడికత్తుల ఈదయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు స్టేషన్‌లో న్యూ ఇయర్ వేడుకలు



**నేలకొండపల్లి, జనవరి 1 (ప్రభాతవార్త):** నేలకొండపల్లి పోలీసు స్టేషన్ నందు ఆదివారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కేకును స్థానిక ఎస్సై జి.స్రవంతికట్ చేసి అందరి పంచారు. ఈ సందర్బంగా ఎస్సై జి.స్రవంతి మాట్లాడుతూ అందరికి నూతన సంవత్సర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, నాయకులు కొండా కనకప్రసాదు, బచ్చలకూరి శ్రీనివాసరావు, కొర్లకుంట కిరణ్, కుక్కల సామేలు, పగిడికత్తుల రాంబాబు, పెద్దపాక వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## డాక్టర్ విశారదన్ పాదయాత్రకు సంఘీభావం

**నర్సంపేట, జనవరి 1, (ప్రభాతవార్త)** దళిత శక్తి ప్రోగ్రాం ఆధ్వర్యంలో డాక్టర్ విశారదన్ మహారాజ్ చేస్తున్న పదివేల కిలో మీటర్ల స్వరాజ్య పాదయాత్రకు సంఘీభావంగా నర్సంపేట మండల కేంద్రంలో నీ అంబేద్కర్ సెంటర్ వద్ద సంతకాల సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నర్సంపేట మండల అధ్యక్షుడు సంగాల శివకృష్ణమహారాజ్, మాదాసి శ్రీనివాస్, బోడ మొగిళి, మాదాసి కొమురయ్య, అలువాల శ్రీనివాస్, బోడ ప్రవీణ్, బరిగెల మోహన్ గణిపాక బాబు, పుట్ట కన్ని తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా పర్ణశాలలో తెప్పోత్సవం

**-గౌతమీనదిలో హంస**

**వాహనంపై స్వామివారి విహారం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

శ్రీవైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో ఆదివారం సాయంత్రం గౌతమీనదిలో శ్రీసీతారామచంద్రస్వామి వారి తెప్పోత్సవ కార్యక్రమం కన్నులపండువగా నిర్వహించారు. గోదావరి నది వద్ద విద్యుత్ దీపాలతో అలంకరించిన హంసవాహనంపైకి ఉత్సవమూర్తులను కూర్చోబెట్టి శాస్త్రయుక్తంగా నదిలో స్వామి వారి తెప్పోత్సవ కార్యక్రమాన్ని వేదపండితులు వేదమంత్రోచ్చరణాల నడుమ బాణసంచా మేళతాళాల నడుమ మూడు పర్యాయాలు నదిలో విహరింపజేశారు. తొలుత ఉత్సవమూర్తులను మేళతాళాలతో ఆలయం నుండి పల్లకీపై ఊరేగింపుగా సమీప గోదావరి నది



వద్దకు తోడ్కొని వెళ్ళారు. గోదావరి వద్ద పూజా కార్యక్రమాల అనంతరం శ్రీసీతారామచంద్రస్వామి వారిని హంసవాహనంపై కూర్చోబెట్టారు. దేవాలయ ఏఈవో భవానిశంకర్ దంపతులు దుమ్ముగూడెం తహసిల్దార్ కే.చంద్రశేఖర్, ఎంపీడీవో చంద్రమౌళి, దుమ్ముగూడెం సీ.ఐ దోమల రమేష్, ఎంపీవో ముత్యాలరావు తదితరులు హంసవాహనంపై ఉన్న స్వామివారికి పూజలు నిర్వహించారు. తెప్పోత్సవం సందర్భంగా చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు, పర్ణశాలకు విచ్చేసిన భక్తులు తెప్పోత్సవ కార్యక్రమాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో గోదావరి నదీ తీరం వద్దకు వచ్చి తెప్పోత్సవ కార్యక్రమాన్ని తిలకించారు. జై శ్రీరామ్ జై జై శ్రీరామ్ అనే నినాదాలతో గోదావరి నదీ తీరం మారుమ్రోగింది. ఇదిలా ఉండగా సోమవారం ఉదయం తెల్లవారుజామున 5 గంటల నుండి 6 గంటల వరకు ఉత్తరద్వారదర్శనం ద్వారా స్వామి వారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఇందుకు అన్ని ఏర్పాట్లను దేవాదాయ శాఖ అధికారులు పూర్తి చేశారు. పర్ణశాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దుమ్ముగూడెం మండల అధికారులు, గ్రామపంచాయతీ అధికారులు దుమ్ముగూడెం సీ.ఐ దోమల రమేష్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, నీటిపారుదల



శాఖ అధికారులు పంచాయతీరాజ్ శాఖ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# హ్యాపీ న్యూ ఇయర్ జోష్

**-ప్రత్యేకంగా చర్చిల్లో ప్రార్థనలు**

**-పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో న్యూ ఇయర్ వేడుకలు**

**-పలు పార్టీల, యూనియన్ కార్యాలయాల్లో స్వీట్ల పంపిణీ**

**-ఆనందంలో యువత కేరింతలు**

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 1:

పినపాక నియోజకవర్గంలో న్యూ ఇయర్



సంబురాలు ఘనంగా జరుపుకున్నారు. కొత్త ఆశలు సరికొత్త ఆశయాలతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ హ్యాపీ న్యూ ఇయర్ జోష్‌తో ఒకరినొకరు కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆనందోత్సాహాలతో కేక్‌లు కట్ చేసి పంచి పెట్టారు. యువత కేరింతలు కొడుతూ ఆనందంతో బాణా సంచాలు కాల్చి బైక్ ర్యాలీ నిర్వహించారు. పలు ప్రాంతాల్లో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు, ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి కొత్త సంవత్సరం సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.

**-మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో...**

మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు న్యూ ఇయర్ కేక్ కట్ చేసి ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు ఎలాంటి కష్టాల బారిన పడకుండా కుటుంబంతో కలిసి ఆనందంతో జీవించాలన్నారు. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న భక్తులు

పాల్వంచ, జనవరి 1 - ప్రభాతవార్త:

మండలంలోని పెద్దమ్మతల్లిని నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఆంగ్ల నూతన సంవత్సరం, ఆదివారం కావడంతో వేల సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక గోత్రనామార్చన పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈవో రజనీకుమారి, ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు. ఈ నెల 6వ తేదీన ఆలయంలో ఛండీహోమం ఉంటుందని అన్నారు.



## ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ఖమ్మం విద్యావిభాగం, జనవరి 1, ప్రభాతవార్త :

నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ జర్నలిస్టుల ఆత్మీయ నూతన సంవత్సర వేడుకలు ఖమ్మం ప్రెస్‌క్లబ్లఓ లట్టహాసంగా ఆదివారం నిర్వహించారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్‌బాబు, మైసా పాపారావు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకకు టీయుడబ్ల్యుజె (ఐజేయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్టెకోల రాంనారాయణ, టీయుడబ్ల్యుజే (టీజెఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, టీడబ్ల్యుజెఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె శ్రీనివాసరెడ్డి, ఐజేయు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావులు మాజరై జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడుతూ..... నూతన సంవత్సర వేడుకలకు యూనియన్ల కతీతంగా జర్నలిస్టులు భారీగా తరలిరావడం అభినందనీయమన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఇలాగే కలిసికట్టుగా ఐక్యతతో ముందుకు సాగాలని కోరారు. డబుల్ బెడ్ రూం ఇండ్లు, ఇంటి స్థలాల సాధనకు కృషి చేయాలని, అదే విధంగా ప్రెస్‌క్లబ్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని కోరారు. శ్రీఇనవాసరెడ్డి, సీవీఆర్ శ్రీనివాస్, కురాకుల గోపి, టీఎస్ చక్రవర్తి, గోవింద్, బాలబత్తుల రాఘవ, అమరవరపు కోటేశ్వరరావు, జనతా శివ, నామా పురుషోత్తం, యలమందల జగదీష్, కొరకొప్పుల రాంబాబు, బిక్కి గోపి, ముత్యాల కోటేశ్వరరావు, వేణు, మాదవ్, చెరుకుపల్లి శ్రీనివాస్, జానీపాషా, తిరుపతిరావు, మేడి రమేష్, ఉత్కంఠం శ్రీనివాస్, జీవన్‌రెడ్డి, రామకృష్ణ, మోహన్, సికే న్యూస్ ఉపేందర్, పానకాలరావు తదితరులు పాల్గొన్నారు.



# మంత్రితో పాటు ప్రముఖులకు టీయుడబ్ల్యుజే శుభాకాంక్షలు

**ఆకుతోట ఆదినారాయణకు**

**అభినందనలు వెల్లువ**

ఖమ్మం విద్యావిభాగం, జనవరి 1, ప్రభాతవార్త :

నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజెఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ఆధ్వర్యంలో జర్నలిస్టుల బృందం ఆదివారం



రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌తో పాటు పలువురు ప్రముఖులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను తన క్యాంప్ కార్యాలయంలో మంత్రి పువ్వాడను కలిసి జర్నలిస్ట్ యూనియన్ నాయకులు పుష్ప గుచ్ఛాలు, నోట్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి స్పందిస్తూ ఇటీవల జరిగిన



జర్నలిస్టుల ఉమ్మడి ఖమ్మం జిల్లా మహాసభలో మరోమారు జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన ఆకుతోట ఆదినారాయణను అభినందించి ఆప్యాయంగా అలింగణం చేసుకున్నారు.

**– జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్లకు శుభాకాంక్షలు**

జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, పోలీసు కమిషనర్ విష్ణు ఎస్ వారియర్, జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్‌లను జర్నలిస్టుల బృందం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్‌లు అప్యాయంగా పలకరించి ఇటీవల ఎస్ఆర్ గార్డెన్‌లో జరిగిన జర్నలిస్టుల మహాసభను ప్రస్తావిస్తూ సభకు జర్నలిస్టులు భారీగా తరలిరావటం అభినందనీయమని జిల్లా అద్యక్షులు ఆకుతోట ఆదినారాయణను ప్రత్యేకంగా అభినందించారు.

**– మాజీ ఎంపీ పొంగులేటిని కలిసిన ఆదినారాయణ బృందం**

టీయుడబ్ల్యుజె (టీజెఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ఆధ్వర్యంలో జర్నలిస్టుల బృందం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని తన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2వ సారి జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన ఆకుతోట ఆదినారాయణను అదే విధంగా వివిధ విబాగాల్లో నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినందించారు.

**– తుమ్మలను కలిసిన టీయుడబ్ల్యుజే నేతలు**

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును జర్నలిస్టుల బృందం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన



జిల్లా కార్యవర్గాన్ని తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు. టీయుడబ్ల్యుజే (టీజెఎఫ్) జిల్లా ప్రదాన కార్యదర్శి చిర్రా రవి, ఉపాధ్యక్షులు వెన్నబోయిన సాంబశివరావు, బొల్లం శ్రీనివాస్, ప్రశాంత్‌రెడ్డి, టీఎస్ చక్రవర్తి, టెంజు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ, రజినీకాంత్, ఖమ్మం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్‌బాబు, కోశాధికారి కొరకొప్పుల రాంబాబు, బిక్కి గోపి, నగర అద్యక్షులు బాలబత్తుల రాఘవ, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, కరీష అశోక్, నాయకులు జానీపాషా, పిన్ని సత్య నారాయణ, ఉత్కంఠం శ్రీనివాస్, పానకాలరావు, ఈసంపల్లి వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.